కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 15, జులై 2024 | 16 పేజీలు



# నిధులు తెచ్చే బాధ్యత నాది

కరీంనగర్ ప్రభాతవార్త: స్మార్ట్ సిటీ మిషన్ పొడిగింపు సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సన్మానించారు.



2లో...

కరీంనగర్‌ను అద్దంలా తీర్చిదిద్దుతా

అభివృద్ధిపై మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగులతో చర్చిస్తా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్








































# నిధులు తెచ్చే బాధ్యత నాది

మొదటి పేజీ తరువాయి...






మాజీ డిప్యూటీ మేయర్లు గుగ్గిళ్ల రమేష్, అబ్బాస్ షమీ సహా 30 మందికిపైగా కార్పొరేటర్లు హాజరై బండి సంజయ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌తో తమకున్న అనుబంధాన్ని పలువురు కార్పొరేటర్లు గుర్తు చేసుకున్నారు. దతతమతో కలిసి దకార్పొరేటర్‌గా పనిచేసిన సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగడం గర్వకారణమన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ గడవును కేంద్రం పొడిగించినందుకు కార్పొరేటరర్లంతా బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంతో మాట్లాడి కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది, అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇలాంటి సందర్భం వస్తుందని, అందరూ కలిసి సన్మానిస్తారని నేను ఊహించలేదని, ఇదే కార్పొరేషన్‌లో నేను రెండు సార్లు కార్పొరేటర్‌గా పనిచేసిన నన్ను గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం, కార్పొరేటర్ల సహకారంతో నా మార్క్ ఏంటో చూపిస్తానని, కార్పొరేషన్‌ను వదిలే ప్రసక్తే లేదని, అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిపై ప్రణాళికను రూపొందించడని, వాటి అమలు కోసం నిధులు తీసుకొస్తానని అన్నారు. మేయర్ నన్ను ఇటీవల కలిసి కార్పొరేషన్ అభివృద్ధి కోసం అద్భుతమైన ప్రణాళికను మా ముందుంచారని, వాటి అమలు కోసం కృషి చేస్తానన్నారు. బమూశా రాబోయే జనరల్ బాడీ చివరి సమావేశం కాదు.. పేరు కోసమో, మీడియా కోసమో కాకుండా ప్రజల కోసం చర్చించండి, ప్రణాళికను రూపొందించండి, ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేలా మాట్లాడండని సూచించారు. ఆ ప్రణాళిక అమలు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లను కలిసి చర్చిస్తానని, నిధులు తీసుకొచ్చే బాధ్యత మాది అని పేర్కొన్నారు.

# వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉంది

**- ఆదుకోవాలంటూ కేంద్ర మంత్రి బండికి యజమానుల వినతి**

**- సానుకూలంగా స్పందించిన బండి సంజయ్**

**సిరిసిల్ల బ్యూరో, జూలై 14, ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉంది...ఆదుకోవాలని కోరుతూ వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసారు. సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం, చేనేత వస్త్ర వ్యాపార సంఘం, పవర్‌లూం ఉత్పత్తిదారుల సంఘం, సిరిసిల్ల ఆసాముల సంఘం, ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. వస్త్ర వ్యాపారం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని ఉపాధి లేక కార్మికులు ఆత్మహత్యల బారిన పడుతున్నారని యజమానులు వివరించారు. పరిశ్రమను ఆదుకోవడానికి వెంటనే ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలోనే సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సమస్యలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, సిరిసిల్ల బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశ్రమ యజమానులు, ఆసాములు కరీంనగర్‌కు వెళ్ళి మంత్రిని కలిసారు. ఈ కార్యక్రమంలో పాలిస్టర్ సంఘం ప్రతినిధులు ఆడెపు భాస్కర్, అంకారపు రవి, దూస రమేష్, మండల బాలరాజు, బందారి అశోక్, బూట్ల సతీష్ చేనేత వస్త్ర వ్యాపారుల సంఘం ప్రతినిధులు తాటిపాముల దామోదర్, గౌడ రాజు, శ్రీగాద విష్ణు, సావ గణేష్, టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ నుంచి కట్టకోల లక్ష్మీనారాయణ, కోడం అశోక్, ఆసాముల సంఘం నుంచి సిరిసిల్ల రవీందర్, కోడం సుభాష్, బోగ కమాలాకర్, చేరాల అశోక్, మండల రాజు, బూర శ్రీనివాస్, ఆడెపు సాగర్, దూస అశోక్, దూస రమేష్, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదంలో ఇద్దరు ప్రముఖులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**- నజీమొద్దిన్, తౌటం సతీష్‌లపై కుల దూషణ బెదిరింపుల ఫిర్యాదు**

**- ఆ ఇద్దరిపై బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసిన సిఐ ఇంద్రసేనా రెడ్డి**

**- కోల్‌బెల్ట్ ఏరియాలో సంచలనం సృష్టించిన కేసు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పట్టణంలో ఇద్దరు ప్రముఖులపై కులం పేరుతో దూషణలతోపాటు చంపుతామని బెదిరింపులు చేసినట్లు ఒక గృహిణి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ జరిపి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ద్వారా కేసు నమోదు చేశారు. గోదావరిఖని మార్కండేయకాలనీ సర్వే నెంబర్ 595 భూమి 2420 చదరపు గజాల భూమి తమదని, ఆ భూమితో సంబంధం లేని వారు అట్టి భూమిని ఆక్రమణకు పాల్పడుతుండగా, సదరు భూమి మాది మా నాన్న వడ్డెపల్లి రాంచందర్‌కు సంబంధించిన భూమి అని అడ్డు పోతే తౌటం సతీష్, నజీమొద్దిన్ అనే ఇద్దరు వ్యక్తులు తనను భయభ్రాంతులకు గురి చేసి, చంపుతామని బెదిరింపులతో పాటు మా కులాన్ని దూషణలు చేస్తూ కులం పేరుతో దూషించారని, వీరు ఇద్దరు ప్రవర్తించిన తీరు భయంకరంగా ఉందని, వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని, చంపుతామని బెదిరించిన వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో చిలుక భారతి వన్‌టౌన్ పోలీసులను కోరారు. ఈ ఫిర్యాదుపై 329(3), 324(4), 296(బి), 351(2) ఆర్.డబ్ల్యూ. 3(5) బిఎన్ఎస్ 3(1)(ఆర్)(ఎస్), 3(2)(విఎ) ఎస్సీ, ఎస్టీ పిఓఎ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సిఐ ఇంద్ర సేనా రెడ్డి తెలిపారు.



# పోస్టల్ ప్రమాద బీమా... గ్రామీణ ప్రజలకు ధీమా

**- పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నరేష్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మారుతున్న జీవన శైలిలో మనకు ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో ఎవరూ ఊహించని పరిస్థితుల్లో మనం జీవిస్తున్నామని, అలాంటిది గ్రామీణ ప్రజలకు ఎలాంటి బీమా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో వాటిలో ఏవి ఉపయోగపడుతాయో తెలియదని, అలాంటి వారి కోసమే పోస్టాఫీస్ వారు పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో అతి తక్కువ ధరలతో ప్రమాద బీమా, ప్రమాదవశాత్తు ఆరోగ్య బీమా కలిపి తీసుకువచ్చిందని పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. ఆనుకోని ప్రమాదాల్లో ఎవరైనా చనిపోతే వారిపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి ఎంతో బాధాకరంగా ఉంటుందని, భార్య/భర్త మరణిస్తే వారి పిల్లలచదువులు, ఇతర అవసరాల కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితని, అందుకే ఇటీవలి కాలంలో ప్రమాద బీమాపై చాలా మందిలో అవగాహన పెరిగిందని, ఈ క్రమంలో భారత ప్రభుత్వం తపాలా శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చిందని, ఇది గ్రామీణ ప్రజలకే కాకుండా పట్టణ ప్రజలకు కూడా వర్తిస్తుందని ఆయన తెలిపారు.

**అందుబాటులో ఉన్న పథకాలు, వాటి వల్ల లాభాలు...** పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో తక్కువ ప్రీమియంతో బీమా చేసుకొని ఎక్కువ మొత్తంలో రూ.5లక్షల నుంచి 15లక్షల ప్రయోజనంతో తమ కుటుంబాలకు ఎలాంటి లోటు రాకుండా బీమా ప్రయోజనం లభిస్తుందని తెలిపారు. తపాలా శాఖ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకుంటే తమపై ఆధారపడిన కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా చూడొచ్చని, అది కూడా చాలా తక్కువ ప్రీమియంతో మనపై ఆధారపడిన కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా చేసుకోవచ్చని, ఇట్టి పథకానికి 18 సంవత్సరాల నుంచి 65సంవత్సరాల లోపు వారు అర్హులని తెలియజేశారు. కేవలం 320 రూపాయల నుంచి 799 రూపాయల లోపు ప్రీమియంతో అందిస్తున్నామని తెలిపారు. ఇంకా తపాలా శాఖ బీమా ద్వారా మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ఇప్పటి వరకు పెద్దపల్లి పోస్టల్ డివిజన్‌లో 10 మందికి పది లక్షల చొప్పున కోటి రూపాయల ప్రమాద బీమా సొమ్మును చెల్లించామని, అలాగే 46 మందికి 17లక్షల వరకు ఆరోగ్య బీమా సొమ్మును చెల్లించామని తెలిపారు. పోస్టల్ ప్రమాద బీమాకు సంబంధించిన దగ్గరలోని పోస్టాఫీస్‌ను సంప్రదించాలని తెలిపారు.

# క్షుద్రపూజల కలకలం

**- గుప్త నిధుల కోసం తవ్వకాలు - పోలీసుల అదుపులో నిందితులు**





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి శివారు చందపల్లి గ్రామంలో క్షుద్రపూజలు కలకలం సృష్టించాయి. చందపల్లి ఎస్ఆర్ఎస్‌పి ప్రధాన కాలువ సమీపంలో గుడారం వేసుకొని అర్ధరాత్రి సమయంలో క్షుద్ర పూజలు చేశారు. ఆ ప్రాంతంలో గుప్త నిధులున్నాయని పెద్ద గొయ్యి తీసి, క్షుద్రపూజలు చేశారు. దీంతో గ్రామస్తులు వారిని పట్టుకున్నారు. పెద్దపల్లి సుభాష్ నగర్‌కు చెందిన పంపాటి శోభ చందపల్లి గ్రామంలోని తన భూమిలో ఆమె కుమారుడు పంపాటి సాయికృష్ణ, మహాముత్తారంకు చెందిన పూజారి నిగమల్లి రంజిత్, సాయి కృష్ణ సే స్నేహితులు పెద్దబొంకూర్‌కు చెందిన ఎస్.డి.నల్మాన్, ఎండి.నర్సర్‌తో కలిసి గుప్త నిధులతో కోసం క్షుద్రపూజలు నిర్వహించి, తవ్వకాలు చేశారు. దీన్ని గ్రామస్తులు గుర్తించి, వారిని పట్టుకున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు పెద్దపల్లి గిర్దవార్ 1 అక్కడికి చేరుకొని వారి వివరాలు సేకరించారు. 1672 సర్వే నెంబర్‌లో గుప్త నిధుల కోసమని అక్రమంగా తవ్వకాలు జరిపి ప్రజలలో అభద్రత భావాన్ని కలిగిస్తున్నారని గిర్దవార్ 1 పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

# దంత వైద్యుల కార్యవర్గం ఎన్నిక..

**- అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్లు సతీష్‌కుమార్, పి రాజు**

సిరిసిల్ల బ్యూరో, జూలై 14, (ప్రభాతవార్త) :

కరీంనగర్ డెంటల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం సిరిసిల్లలో జరిగిన ఒక సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ డెంటల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్



ఎస్ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పి రాజులను ఎన్నుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్లు బాస్కర్ రెడ్డి, శివరామకృష్ణ, శివ సంతోష్, గోపికృష్ణ, దోర్నాల శ్యాంసుందర్ రెడ్డి, విజయకుమార్, కె రాజేందర్, మహిళ దంత వైద్యులు జ్యోతి, స్నేహ, జవాలి రెడ్డి, సుష్మిత, ఆకాంక్ష, ప్రియాంకలను ఎన్నికున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి సుమారు 70 మంది డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దంత వైద్యుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తామని అధ్యక్షులు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజులు తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులకు డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**డాక్టర్లు అర్జున్,పూర్ణచందర్‌రావు**

గొల్లపల్లి,(ప్రభాతవార్త) :

వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని డాక్టర్లు అర్జున్, పూర్ణచందర్‌రావులు అన్నారు. గొల్లపల్లి మండలం శంకర్‌రావుపేట, లక్ష్మీపూర్‌లలో అర్జున్ అక్షర హాస్పిటల్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నారులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో పిల్లలకు న్యూమోనియా, జలుబు, దగ్గు, జ్వరం లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ఇంటి పరిసరాల్లో మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి గోలి లక్ష్మీగంగారెడ్డి, గోవిందుల లావణ్యజలపతి, గణేష్, సుద్దాల శేఖర్, మిట్టపల్లి రమేష్, బాధినేని మల్లారెడ్డి, ఉల్లంగుల రాజమౌళి, అంతెలువుల గణ తిరుమల, రొడ్డ లక్ష్మణ్, రంజిత్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చుక్కయ్య, మల్లయ్య, లక్ష్మి, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న యువకుడు

**- పట్టుకున్న పోలీసులు**

సుల్తానాబాద్, (ప్రభాతవార్త).

సుల్తానాబాద్ పట్టణంలో గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని ఆదివారం ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. స్థానిక



పూసాల రోడ్డులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, పట్టణంలోని జవహర్ నగర్‌కు చెందిన బబ్లూ అనే యువకుడు స్కూటీలో 271 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా, పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర, చంద్రాపూర్ నుంచి గంజాయి తీసుకు వచ్చి వివిధ ప్రాంతాలలో సరఫరా చేస్తున్న క్రమంలో పట్టుబడ్డాడు. యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. నిందితుని వద్ద మహారాష్ట్ర రైల్వే టికెట్, బస్సు టికెట్ లభ్యమయ్యాయని, మొబైల్ ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీర్లపల్లిలో సింగరేణి వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).

సింగరేణి ఆర్జీ 2 ఏరియా ప్రభావిత గ్రామమైన వీర్లపల్లిలో సెక్టార్ 3



వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఎస్ఓటుజిఎం ఎన్.వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామాల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా సింగరేణి వైద్యులచే అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఓటుజిఎం ఎన్.వెంకటేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేణుగోపాల రావు, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్, మహమ్మద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పద్మ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాటం

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక**

గోదావరిఖని, (ప్రభాతవార్త).

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాటం చేస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు పూర్తికావస్తున్న వాగ్దానాలను అమలు పరచడంతో తాత్సరం కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించిందని, ఈ నెల 22న తహశీల్దార్ కార్యాలయాల ముందు, 29న కలెక్టరేట్ల ముందు ప్రదర్శనలు, ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, తీగుట్ల రాములు, దేవన్న, సమ్మయ్య తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని మృతదేహం...

**కాసర్లగడ్డ మహిళగా గుర్తింపు**

ముత్తారం, (ప్రభాతవార్త).

ముత్తారం మండల కేంద్రం నుంచి పారుపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన గల బావిలో ఈ నెల 8న గోనె సంచిలో కట్టి లభ్యమైన గుర్తు తెలియని మహిళా మృతదేహం మండలంలోని కాసర్లగడ్డకు చెందిన మహిళ పెరుక రాజేశ్వరీ (60)గా గుర్తించినట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. రాజేశ్వరీ గత కొన్ని రోజులుగా కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఇటీవల లభ్యమైన మృతదేహం రాజేశ్వరిదేనని కుటుంబ సభ్యులు గుర్తించినట్లు ఆయన తెలిపారు. అయితే రాజేశ్వరీ హత్య చేసింది ఎవరనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ మధుసూదన్ చెప్పారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న పోలీసులు

ముత్తారం, (ప్రభాతవార్త).

ముత్తారం మండలం పోతారం గ్రామం నుంచి పెద్దపల్లి వైపునకు అక్రమంగా తరలిస్తున్న ఐదు పశువులను పోతారం ఎక్స్‌రోడ్డు వద్ద



శనివారం పట్టుకున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. టాటా ఎసి ట్రాలీలో నాలుగు ఆవులు, ఒక గేదెను కొంత మంది వ్యక్తులు కొనుగోలు చేసి, కోళబరాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుకున్న పశువులను గోదావరిఖనిలోని గోశాలకు తరలించామని, వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఆవులను తరలిస్తున్న చింతల శ్రీనివాస్, తొటం నరేష్‌లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# రోటు వెయిటర్ దొంగ అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

సుల్తానాబాద్, (ప్రభాతవార్త).

వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్‌ను దొంగిలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. పోలీసు కథనం ప్రకారం ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని, కొలనూర్‌లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని, నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్‌లో నివసిస్తూ తిరుపతి రెడ్డి రాకపోకలు కొనసాగిస్తుండగా, సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పది వేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగిలించాలనే ఆలోచన రాగా కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్‌ను సుద్దాల గ్రామానికి తీసుకు వచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్‌ను ట్రాక్టర్‌కు తగిలించుకొని వెళ్లాడని సిఐ వివరించారు. శనివారం పట్టణంలో వడ్డెర కాలనీ సమీపాన వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా, ట్రాక్టర్‌కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళ్తున్న తిరుపతి రెడ్డిని అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా, నేరం ఒప్పుకొనగా కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐలు శ్రవణ్ కుమార్, నరేష్, ఎఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్‌లను ఎస్ఐ అభినందించారు.



## ఆకట్టుకున్న పెద్దపులుల వేశాధారణలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త
మొహర్రం వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఆనంద్‌నగర్ ప్రాంతానికి



చెందిన యువత పెద్దపులుల వేశాలు వేశారు. ఈసందర్భంగా పీరీల స్థలానికి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, మొక్కులు తీరు ్చకున్నారు. ఈ మేరకు పలువురి ఇండల్లోకి వెళ్లి నృత్యాలు చేశారు. పెద్ద సంఖ్యలో పెద్దపులుల వేశాలు వేయడంలో పిల్లలు, పెద్దలు తేడాల లేకుండా తిలకించారు.

## నేషనల్స్‌కు ఎంపికైన కరాటే విద్యార్థులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త
తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే డో ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ కరాటే చాంఫియన్ షిప్ 2024ఆల్ ఇండియా



స్టేట్ లెవల్ టోర్నమెంట్ అండ్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెలక్షన్స్ జూలై 13న శనివారం కరీంనగర్‌లోని పద్మనగర్‌లో గల ఇందిరాగార్డెన్‌లో కటా, కుమ్మితే క్యాటగిరిలో 10జిల్లాతో పోటీ పడిన కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపి నేషనల్స్ కు ఎంపికయ్యారు. కుమ్మితే 14సంవత్సరాల 56కేజీ విభాగంలో కటుకం హేమంత్‌కుమార్, 17సంవత్సరాల 59కేజీ విభాగంలో రాహుల్, 63కేజీ విభాగంలో హేమంత్, 23సంవత్సరాల 50కేజీ విభాగంలో గాజెంగి కిశోర్ ప్రతిభ చూపి నేషనల్‌కు సెలెక్ట్ అయినందుకు కోచ్ రమేష్ అభినందనలు తెలిపారు.

## రాయికల్ ప్రజలపై ఎమ్మెల్యే సంజయ్‌కు వివక్ష ఎందుకు : బీఆర్ఎస్ నాయకులు

రాయికల్, ప్రభాతవార్త
రాయిల్ ప్రజలకు జగిత్యాల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ ఎందుకు వివక్ష చూపుతున్నారని జగిత్యాలపై ఉన్న ప్రేమ రాయికల్‌పై ఎందుకు లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బీఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎమె ్మల్యే, ఎమె ్మల్సీ రాయికల్ పట్టణానికి ఎందుకు నిధులు కేటాయించలేరన్నారు. ప్రస్తుతం పురపాలక సంఘ సిబ్బందికి నెలసరి జీతాలు చెల్లించే పరిస్థితి లేకపోవడం ప్రభుత్వ సమర్థతకు తార్కాణంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల యధావిధిగా కొనసాగించాలని, రేషన్ కార్డులు లేక అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సి లర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, మారంపల్లి సాయి, నాయకులు అనీల్‌కుమార్, శ్రీరాముల సత్యనారాయణ, పెండెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ అధ్యక్షునిగా సత్యనారాయణ

కథలాపూర్, ప్రభాతవార్త
జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ జిల్లా అధ్యక్షునిగా కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన చెదలు సత్యనారాయణ ఘన విజయం సాధించారు. జిల్లా కేంద్రంలో బండారి గార్డెన్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ చేయగా సమీప అభ్యర్థులు షేర్ విజయ్, మరాఠీ సత్యంలపై సత్యనారాయణ 265ఓట్లతో విజయం సాధించారు. ఉపాధ్యక్ష పదవుల కోసం 4గురు పోటీ చేయగా పట్టణానికి చెందిన బండారి



శంకర్, జగిత్యాలకు చెందిన పుప్పాల రాజేష్‌లు గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## చినుకు పడితే చిత్తడే

### కాలువలను తలపిస్తున్న ప్రధాన రోడ్లు

### పేరుకు మాత్రమే స్పెషల్ ఆఫీసర్

చిన్నగూడూరు,జూలై14,ప్రభాతవార్త
మండలకేంద్రంలోని ప్రధాన వీదిలో చినుకు పడితే రోడ్డుమొత్తం చిత్తడిచిత్తడిగా తయారవుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాశరథి ప్రాంగాణం నుండి గ్రంథాలయం,ముత్యాలమ్మగుడికి వెళ్లాలంటే వర్షపు నీటితో రోడ్లు బురదమయంగా కావడంతో అడుగు తీసి అడుగు పెట్టాలంటే ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షం పడినా ప్రధీన వీదులు కాలువలను తలపిస్తున్నాయన్నారు. మండలకేంద్రంలోని ప్రధాన వీదిలో ఇలా ఉంటే శివారు కాలనీల పరిస్థితి చెప్పనక్కర్లేదు. స్కూల్ పిల్లలు స్కూల్‌కు వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. వృద్దులు, దివ్యాంగులు ఎక్కడ జారిపడుతామోనని ఆ రోడ్డువైపు వెళ్లడం కూడా మానేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కనీసం జాడ కూడా లేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవ తీసుకొని నీటి నిల్వ లేకుండా చేసి రోడ్డు మరామత్తులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త



## విద్యుత్‌షాక్‌తో గెదె మృతి

ఇనుగుర్తి,జూలై 14, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో గెదె మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాదితుడు నాయిని మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని కౌలురైతు గుగులోతు రమేష్ చేస్తున్న పొలంలో విద్యుత్ వైర్లు తాకి సుమారు రూ.70వేల విలువైన పాలిచ్చే బర్రె మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## కాటమయ్య కిట్ల పంపిణీ హర్షనీయం



ఇనుగుర్తి,జూలై 14, ప్రభాతవార్త
రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ గౌడ్‌లకు పెద్దపీఠ వేస్తుందని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు రాజేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ... ఆదివ ారం కాటమయ్య కిట్ల పంపిణీ చేయడం అభినందనీయమని, గీతా కార్మీకులపై తనకున్న అభిమానాన్ని వ్యక్త పరిచారని కొనియాడారు.

# మాంసం విక్రయాల్లో మహామాయ

**-ధర ఎక్కువ... నాణ్యత ప్రశ్నార్థకం**

**-ఇష్టానుసారం విక్రయాలు**

**-ప్రజల ఆరోగ్యంతో వ్యాపారుల చెలగాటం**

పరకాల- ప్రభాతవార్త:
పరకాల పట్టణంలో మాసం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అనారోగ్యంతో మృత్యువాత పడే స్థితిలో ఉన్న జీవాలను చౌకధరలకు కొనుగోలు చేసి వాటిని కోసి విక్రయిస్తున్నారు. మరి కొందరు మాసం వ్యాపారులు గొర్రెలను కోసి మేక పొట్టేలుగా నమ్మించి అంటగడుతున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కిలో మాంసం ధర రూ.900ల వరకు విక్రయిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న గొర్రెలు, మేకలను కటికలు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. వదశాల లేకపోవడంతో ఇంటి వద్దనే అపరిశుభ్ర వాతావరణంలో వాటిని వధించి మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఆడ గొర్రెల మాంసాన్ని పొట్టేలుగా నమ్మించి అమ్ముతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎలాంటి మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఇది ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది.



**-అనుమతి లేకుండా మేకపోతుల మాంసం విక్రయం...**

మాంసం వ్యాపారులు పాటించకుండా విక్రయాలు జరుపుతున్నారని వినియోగదారులు విమర్శిస్తున్నారు. నిబంధనల ప్రకారం మాంసం విక్రయాదారులు తమ ఇష్టానుసారంగం గొర్రె పోతులు మేకపోతులను వదించడానికి వీల్లేదు. పశువైద్యులు పరిరక్షించాకే వధించాల్సి ఉంటుంది. కానీ వ్యాపారులు అలాంటి నిబంధనలు పాటించకుండా అనారోగ్యంతో చనిపోయే స్థితిలో ఉన్న గొర్రెలు, మేకలను కోస్తూ మాంసం విక్రయాలు చేస్తున్నారని ఈ విషయంలో వెటర్నరీ, మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకుంటూ నాణ్యతను పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-వైద్య పరీక్షల మాటేలేదు....**

పరకాల పట్టణంలో సుమారు 50వేల జనాభా ఉండగా ఒక్క వదశాల కూడా లేకపోవడం గమనార్హం. వ్యాపారులు, గొర్రెలు, మేకలు, తీసుకొచ్చాక డాక్టర్లు వాటిని పరిశీలించి పూర్తి గారోగ్యంగా ఉన్నాయని ధృవీకరించిన తరువాతే వాటిని వధించాలి. అనంతరం వైద్యులు మరోసారి పరీక్షలు చేసి, క్షుణ్ణంగా పరిశీలించి, వాటి మాంసం సురక్షితమైందని ముద్ర వేయాలి. ఆ తరువాతే మాంసాన్ని దుకాణాల్లో పెట్టి విక్రయించాల్సి ఉంది. గ్రామాల్లో నాణ్యమైన ఆరోగ్యంతమైన మాంసం దొరకుతుందని ప్రజలు నమ్ముతారు. పండుగలు, శుభకార్యాల సందర్భంగా మాంసం వ్యాపారులు దోపిడి చేస్తున్నారు. నాణ్యతతో పాటు తూకం వేయడంలోనూ వ్యాపారులు ప్రజలను మోసం చేస్తున్నారు. మార్కెట్‌లో అమ్మకం చేసే మాంసంపై ఈగలు, దోమలు వాలకుండా దోమ తెరలు వాడాల్సి నప్పటికీ కనీస నిబంధనలు పాటించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ వెటర్నరీ అధికారులు స్పందించి మాంసం విక్రయదారులు నిబంధనలు పాటించి ప్రజల ఆరోగ్యలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# కోరిన వరాలిచ్చే తల్లి పోచమ్మ

## మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

భక్తులు కోరిన వరాలను తక్షణమే ఇచ్చే తల్లి పోచమ్మ దేవత అని మహిమ గల పోచమ్మ దీవెనలు అందరికీ ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు. ఆదివారం స్థానిక వాణినగర్ పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాస పోచమ్మ బోనాల కార్యక్రమానికి చైర్‌పర్సన్ జ్యోతి,జీవన్‌రెడ్డిలు హాజరయ్యారు. అక్కడి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పుచప్పుళ్లతో కోలాటాల నృత్యాలు,భక్తి పారవశ్యంతో బోనాలతో పోచమ్మ ఆలయానికి చేరుకొన్నారు. అక్కడికి హాజరైన చైర్‌పర్సన్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూ పమన్నారు. అనాదిగా ఆషాడ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు తీసి మొక్కులు చెల్లిస్తూ ఆ తల్లి చల్లని దీవెనలు అందుకొంటున్నా రన్నారు. మహిమ గల తల్లి పోచమ్మ కోరిన వరాలను ఇచ్చే అమ్మగా ప్రసిద్ధిగాంచిం దన్నారు. పోచమ్మతల్లి అందరినీ చల్లగా ఉండాలని చైర్‌పర్సన్ కోరారు. లష్కర్ బోనాలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేసిందని చైర్‌పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము, వాణినగర్ పద్మశాలి సేవా సమితి అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి వాసం రఘుకుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,నరేంధర్,కోశాధికారి శ్రీహరి,గౌరవ అధ్యక్షులు చెన్న చంద్రయ్య,కార్యవర్గ సభ్యులు చెన్న శ్రీనివాస్,రఘు,భాస్కర్,గాలిపెల్లి రవి,వేముల రాజు,జయశ్రీ,సుధ, ,సూర్యకళ,సృజన్‌తోపాటు వందలాది మంది మహిళలు ఉన్నారు.



# జగిత్యాల వార్త

## వైభవంగా బోనాల సందడి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల కేంద్రంలోని సాయిరాంనగర్ కాలనీ వాసులు ఆదివారం



రోజున అంగరంగ వైభవంగా ఆషాడ మాసం పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. మహిళలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్,కందుకూరి నాగరాజు,బోనగిరి దేవయ్య,శోభ,జ్యోతి,సంధ్య,వర పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ బాధ్యత పోలీసులదే

## సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

వృద్ధుల ప్రాణ,ఆస్తి సంరక్షణ బాధ్యత పోలీసులదేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ రక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ,సంక్షేమ, రక్షణ చట్టం,సెక్షన్ 21,నియమావళి 21(2)ప్రకారం వృద్ధుల ప్రాణ ఆస్తి సంరక్షణ బాధ్యత పోలీసులదేనని,నియామవళి 21(2)(5) ప్రకారం సీనియర్ సిటిజెన్స్ నుండి ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధించిన పోలీసు అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారన్నారు. తల్లిదండ్రులను కుమారులు పోషించకుంటే ఆర్డీవోకు పిర్యాదు చేయాలని,చట్టప్రకారం 6 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అధికారమున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ప్రతినిధులు నారాయణ,సత్యనారాయణ,సీనియర్ న్యాయవాది సతీష్,రాజ్,సింగం గంగాధర్,పబ్బా శివానందం,జిలా్ల,డివిజన్,మండల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అందరప్రమత్తంగా ఉండాలి

*భీమారం,ప్రభాతవార్త :*

భీమారం మండల కేంద్రంలోని వాతావరణ మార్పుల వల్ల సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఒక్కటి డెంగ్యూ కేసు నమోదు అయిన కారణంగా ప్రతి ఇంటింటికీ తిరిగి పరిశీలించి నీటి నిల్వలను తొలగించి ప్రజలందరికీ డెంగీ,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఉదయం నుండి ప్రతి ఇంటికి తిరిగి జ్వరం వస్తున్న



ప్రతి ఒక్కరినీ మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. రక్త పరీక్షల కోసం జగిత్యాల ల్యాబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్,మేడిపల్లి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్‌చంద్ర,అవారి శ్రీధర్,సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపతిరెడ్డి,హెల్త్ అసిస్టెంట్ సుశీల,సుమలత,రాధ,ఎఎన్ఎం,సంధ్య,లావణ్య,ఆశలు ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

ఆషాడ మాసం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహిళలు,సంఘ సభ్యులు పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలతో సంఘ భవనం వద్ద నుండి మంగళ హారతులతో రాగా యువకులు టపాసులు పేల్చుతూ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారి గుడిచుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కోళ్లు,గొర్రెలను అమ్మవారికి బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకోటి భూమ య్య, ఉపాధ్యాక్షులు చింతల సత్యనారాయణ,ఎదలాపురం భాస్కరాచారి, పొలుకల రాజగణేష్,ఎదులాపురం లక్ష్మణచారి ఎదులాపురం నరసింహచారి, ఎదులాపురం మల్లేశం,దుంపేటి శ్రీనివాస్,మారుపాక రాజన్న,దేవరకొండ కరుణాకర్,తుమ్మనపల్లి వెంకటస్వామి,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన 1992-93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం స్థానిక వాసవి గార్డెన్స్‌లో ఆదివారం ఉల్లాసంగా సాగింది. 31 సంవత్సరాల తర్వాత మిత్రులు ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన గురువులు,తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. గురువులను శాలువాలు పూల బోకేలతో సన్మానించారు. అనంతరం విందు ఆరిగించి స్వీట్లు పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.



## బీర్‌పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహా వారి దేవస్థానంకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం ఇచ్చి తదుపరి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సాగ్రమాట్ మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ శ్రీనివాస్,మండల ఎస్సై కుమారస్వామి, అర్చకులు పెద్ద సంతోష కుమారాచార్యులు,చిన్న సంతోష్‌కుమాం్,ఆచార్యు లు ,మధు కుమార్,ఆచార్యులు,హేమంత్‌కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.



# భూమిని సర్వే చేయించి న్యాయం చేయాలి

**-జాతీయ ఎస్టికమిషన్ సభ్యులు**

**హుస్సేన్‌నాయక్‌ను కోరిన శ్రీనునాయక్**

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూలై14,(ప్రభాతవార్త)

మున్సిపాలిటి పరిధిలో తనకు చెందిన భూమిపై సర్వే చేయించి తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను బాధితుడు భుక్య శ్రీనునాయక్ కోరారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని శనిగపురం రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్లు 273,274,275,278,279 లలో 1973-74సంవత్సరంలో 38/ఈ టెన్స్ యాక్ట్ ద్వారా తన తాతలకు సంక్రమించిన 72ఎకరాల వారసత్వపు భూమిలో 62.23ఎకరాలు డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్‌రెడ్డి, జన్నపురెడ్డి మంజుల, టిఎఫ్‌వై ప్రాజెక్టు అధినేత



తాళ్లకోళ్ల పూర్ణచందర్‌రెడ్డి, సింగం మనోహర్, కర్నావత్ వెంకన్న, కర్నావత్ రాధాబాయి, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు మధుసూదన్, చోడవరపు మోహన్‌రావులతో పాటు మరికొంతమంది తనకు వారసత్వంగా సంక్రమించిన వారసత్వపు భూమిని అక్రమంగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమ పర్మిషన్లు పొంది అక్రమంగా నిర్మాణాలు నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై 12సంవత్సరాల నుండి కలెక్టర్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం దక్కలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అట్టి భూములపై పూర్తిగా విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు. స్పందించిన హుస్సేన్‌నాయక్ జిల్లా సర్వే అధికారిని భూక్య శ్రీనుకు సంబందించిన భూములపై సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక సభ్యులు బోడ పృథ్విరాజ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, మాజీ ఎంపిపి ఎల్తి మల్లయ్య, జిల్లా నాయకులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, జూలై 14 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోల శ్రీను ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి కుటుంబాన్ని ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ పరామర్శించి 25కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను అందచేశారు. సహకరించిన బండి కిరణ్‌కుమార్ గౌడ్ ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు, ట్రస్టు ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి, కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి పెద్ద అవుతున్న జంగిటి

బచ్చన్నపేట, జూలై 14 (ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్ గ్రామంలో గుండోజు లక్ష్మీ మృతిచెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ రూ.5వేలు ఆర్థికసాయాన్ని పార్టీ మండల నాయకులు బందారం క్రాంతికుమార్ ద్వారా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉమాపతి, నరసింహులు, శ్రీహరి, గాల్‌రెడ్డి, రాములు, సుదర్శన్, సాంబయ్య, మల్లయ్య, సత్తయ్య, భద్రయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాడు కిడ్నాప్ కేసు నమోదు చేయని పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-పదహారుచింతల్‌తండాను**

**సందర్శించిన మానవ హక్కుల బృందం**

చెన్నారావుపేట, జూలై 14, (ప్రభాతవార్త



తమ కుమార్తె కిడ్నాప్ అయిందంటూ నాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయని పోలీసులపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల బృందం సభ్యులు అన్నారు. మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామాన్ని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షులు యాదగిరి, పద్మజలు ఆదివారం సందర్శించారు. ప్రేమోన్మాది చేపట్టిన హత్య ఘటనకు సంబంధించిన పలు విషయాలను వారు సేకరించారు. ముందుగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి దంపతుల మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్మాది హత్య ఘటనకు పోలీసులు సైతం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నాడు తమ కూతురు అదృశ్యమైందని తల్లిదండ్రులు కేసు పెడితే పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అంతేగాక చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నాటి ఎస్ఐ చేపట్టిన కౌన్సిలింగ్ పక్షపాతంగా ఉందన్నారు. నిందితుడు నాగరాజు అతని కుటుంబంపై అప్పట్లోనే కేసు పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కేవలం అమాయకులైన ఓ గిరిజన కుటుంబాన్ని అప్పటి ఎస్ఐ మాయమాటలతో మభ్యపెట్టారన్నారు. అంతేగాక నిందితుడు నాగరాజు కొద్ది రోజుల నుండి అనుమానాస్పదంగా తిరిగాడన్నారు. అయినప్పటికి స్థానిక పోలీసులు అలాంటి వాటిని పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. హత్యకు పాల్పడిన నాగరాజుపై మాత్రమే కేసు పెట్టారన్నారు. అంతే తప్ప అతనిని ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారిపై కేసు ఎందుకు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి కేసు విచారణ జాప్యం చేయకుండా నిందితున్ని కఠినంగా శిక్షించి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. అంతేగాక తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా మారిన కూతురు దీపిక కుమారుడు మదన్ విద్యకు భవిష్యత్‌కు ప్రభుత్వమే అండగా నిలువాలన్నారు. అలాగే వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

# డీఎస్సీని అడ్డుకోవడానికి ప్రతిపక్షం కుట్ర

పరకాల, జూలై 14, (ప్రభాతవార్త

డీఎస్సీని అడ్డుకోవడానికి ప్రతిపక్షం కుట్ర చేస్తుందని రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను బలి చేయవద్దని ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్‌గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. పరీక్షలు వాయిదా వేయాలని టిఆర్ఎస్ నేతలు ప్రగల్బాలు పలకడం సరికాదన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేక పోయిందనీ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో యువకులు, విద్యార్థులు ముందుండి పోరాడారని గుర్తు చేశారు. డబ్బు పోగు చేసుకోవడానికి డీఎస్సీ కోచింగ్ సెంటర్లు వాయిదా వేయడానికి వత్తాసు పలుకున్నాయన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పేద విద్యార్థులు మాత్రమే దీక్షలు చేపడుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ విద్యార్థులను తప్పుదోవ పట్టించవద్దన్నారు. విమర్శలు చేసే ముందు హరీష్‌రావు కెటిఆర్ కళాశాల ముందు దీక్షలో పాల్గొనాలని అందుకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందన్నారు. డీఎస్సీ వాయిదా వేస్తే ప్రభుత్వంకు వచ్చే నష్టం ఏమీ లేదని రెచ్చగొట్టే మాటలతో విద్యార్థులు నష్టపో వద్దని యువతకు పిలుపునిచ్చారు. పది సంవత్సరాల కాలంగా ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదారి పడుతూ నష్టపోతున్నారన్నారు. యువతకు ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటుందని అభినయ్‌గౌడ్ గుర్తు చేశారు.

## పారిశుధ్య పనులపై ఇంత నిర్లక్ష్యమా..?

మరిపెడ,జూలై14,(ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి బస్టాండ్ కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉంది. మరుగుదొడ్ల పైప్‌లైన్ లీక్ అయి చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు దుర్గంధం వెదజల్లుతుందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందన లేదని సీతారాంపురం కాలనీవాసులు వాపోతున్నారు. అదేవిధంగా బస్టాండ్ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణ సముదాయాల వ్యాపారస్తులు మున్సిపాలిటి అధికారులకు, ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు



మొరపెట్టుకున్నా స్పందించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వర్షాలు పడడం వలన దుర్వాసనతో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లీకేజి అయిన డ్రైనేజి పైప్‌లైన్‌ను మరామత్తులు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## మొక్కలు నాటి భూగర్భ జలాలను కాపాడాలి

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూలై14,(ప్రభాతవార్త

జిల్లాలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అడుగంటిపోతున్న భూగర్భజలాలను కాపాడాలని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని కృష్ణకాలనీకి



చెందిన ఉపాధ్యాయుడు గురునాథంకు ఇటీవల డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం వారితో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని చెట్లు లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. అంతరించిపోతున్న అడవులు, జీవజాతులు, పెరిగిపోతున్న వాయు, జల కాలుష్యాల నుండి మానవుడు రక్షించబడాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా పీరీల సంబరాలు

కురవి,జూలై14,(ప్రభాతవార్త

మండలం లోని బంచరాయి తండాలో పీరీల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటు న్నారు. ఆదివారం గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మోహరం పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపొగలు, డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరీలతో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఇందులో లాల్‌సాహెబ్, రణ హుస్సేన్‌లను అమితంగా ఆదరిస్తామన్నారు. చావిడి నుండి పీరీలను బయటకు తీసేటప్పుడు ముందుగా లాల్‌సాహెబ్‌ను కొబ్బరికాయ కొట్టి తీస్తారన్నారు. ఆతర్వాత రణ హుస్సేన్ పీరిలను మేకపోతులు, గొర్రెపోతులను బలిచ్చి పీరీలను ఎత్తుకొని రక్తంలో దూకి చావడి ముందు ఉన్న గుండంలో చుట్టూ దూల ఆటలాడి గ్రామాల్లో తిప్పడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, శ్రీకాంత్, భీముడు, శ్రీను, లాలు, దేవ, అశోక్, ఉదయ్, గణేష్, శేఖర్, వినోద్, సుధాకర్, నరేష్, పూర్ణ, భాస్కర్, సుక్య తదితరులు పాల్గొన్నారు.



# మండల బిజెపి అధ్యక్ష పదవీ కోసం ఆశావాహుల పోటీల

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీ కోసం గాను ఆశావాహులు పోటీ పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన కొత్త శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత కారణాల దృష్ట్యా మండల అధ్యక్ష పదవీకి రాజీనామా చేయగా, అప్పటి నుంచి ఇల్లంతకుంట మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీ గత రెండు నెలలుగా ఖాళీగా ఉంది. అప్పటి నుంచి అధ్యక్ష పదవీ కోసం గాను మండల బిజెపి కార్యకర్తలు తామంటే తాము అని ఊహాగానాలు వ్యక్త పరుస్తున్నారు. ఇంతకు ముందు మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన బెంద్రం తిరుపతి రెడ్డి వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేయగా, అనంతరం వచ్చిన నాగ సముద్రాల సంతోష్ అసెంబ్లీ ఎన్నికల వరకు నాలుగు నెలల పాటు మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా కొనసాగారు. అనంతరం కొన్ని కారణాల వల్ల అతడు అధ్యక్ష పదవీ నుంచి వైదొలగారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల ముందు నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ రెడ్డిన మండల బిజెపి అధ్యక్షునిగా అధిష్టానం నియమించారు. కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల కార్యకర్తలతో కలిసి మెలసి పని చేసే పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ గెలుపు కోసం కృషి చేశారు. ఎన్నికల అనంతరం కొత్త శ్రీనివాస్ రెడ్డి తన వ్యక్తి గత కారణాల వల్ల మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీకి రాజీనామా చేయగా, అప్పటి నుంచి రెండు నెలలుగా మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీ ఖాళీగా ఉంది. అప్పటి నుంచి తామంటే తామని మండల బిజెపి కార్యకర్తలు అధ్యక్ష పదవీపై కన్నేసి చూస్తున్నారు. మండలంలోని బిజెపి కార్యకర్తలు మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న తిప్పారపు శ్రావణ్ కుమార్, దేశెట్టి శ్రీనివాస్, అమ్ముల అశోక్, బత్తిని స్వామి, బిజెవైఎం మండల అధ్యక్షుడు వజెపల్లి శ్రీకాంత్, బత్తిని సాయిలు తదితరులు మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీ కోసం గాను తమలో తాము పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది. మండలంలో అధ్యక్ష పదవీ అభ్యర్థి లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంలో పూర్తి బాధ్యత కార్యకర్తలు తీసుకోలేకపోతున్నారు. అందువల్ల వీలైనంత తొందరలో మండల బిజెపి అధ్యక్షుని నియామకం చేపట్టాలని ఇల్లంతకుంట మండల బిజెపి కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుతున్న కొన్ని రోజులు ఆగాలని కార్యకర్తలకు తెలిపినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఇల్లంతకుంట మండల బిజెపి పార్టీ అధ్యక్ష పదవీ అచ్చి వచ్చినట్లు కనబడటం లేదు. మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా కొనసాగిన ముగ్గురు వ్యక్తులు కూడా రాజీనామాలు చేసి, పదవీ నుంచి వైదొలగిన వారే రానున్న మండల బిజెపి అధ్యక్షుడు ఎవరై ఉంటారని మండల ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

# నేటి నుండి మండలంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట

## -- రెండున్నర ఏళ్ళ పిల్లల గుర్తింపు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నుండి జిల్లాలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే మండలంలో కూడా వారం రోజుల పాటు అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు తమ ప్రయత్నాలను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు ప్రవేశాన్ని పొందే దానికంటే ముందు అంగన్‌వాడీ లో ప్రాథమిక విద్యను అభ్యసించే దాంట్లో భాగంగా అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ప్రవేశాన్ని పొందిన సందర్భంలో ఇంకా హోం సిక్ వంటి లక్షణాలకు దూరం కాలేకపోతున్న నేపథ్యంలో అంగన్‌వాడీలలో వారిని పాఠశాల విద్యపై వారిలో ఆసక్తి కలిగే విధంగా మలిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలందరిని గుర్తించి వారందరిని అంగన్‌వాడీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఇందలో భాగంగా వారం రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మొదటి రోజు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గ్రామానికి చెందిన ప్రముఖులతో ర్యాలీ నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. రెండు రోజుల పాటు ర్యాలీలు నిర్వహించిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్ళి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న అమ్మాయి, అబ్బాయిలను గుర్తించి వారందరిని అంగన్‌వాడీలకు రప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు చేయనున్నారు. దీనికి తోడు రెండున్నర సంవత్సరాలు వయసు పూర్తి చేసుకున్న పిల్లలతో పాటు వారు తల్లిదండ్రులందరిని కూడా అంగన్‌వాడీలకు ఆహ్వానించి అక్కడ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అక్కడున్న వాతావరణాన్ని వారికి వివరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. ప్రభుత్వం అంగన్‌వాడీల్లో పిల్లల ఎదుగుదల కొరకు అందిస్తున్న పోషకాహారాలు వారి శారీరక, మానసిక ఎదుగుదల కొరకు అక్కడున్న పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు తల్లిదండ్రులకు వివరించి పిల్లలందరిని అంగన్‌వాడీ బాట పట్టించేందుకు వారిని ఒప్పించనున్నారు. రెండున్నర ఏళ్ళ నుండి 5వ తరగతి వచ్చే వరకు తమ ఆధీనంలో పిల్లవాణ్ణి అన్ని విధాలుగా పాఠశాల విద్య వైపు సంసిద్ధం చేసేందుకు తాము తీసుకోబయే అన్ని చర్యలను ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు వివరించనున్నారు. ఒకసారి పిల్లవాడు పాఠశాల విద్య పట్ల ఆసక్తి పెంచుకున్నట్లయితే భవిష్యత్తులో అన్ని విధాలుగా రాణించే అవకాశాలు ఉంటాయనే ఆలోచనతో ప్రభుత్వం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అంతేకాకుండా ఆరోగ్యంగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు బహుమతులను కూడా ఈ సందర్భంగా ఇవ్వనున్నారు. తమ వద్ద ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరికి సర్టిఫికేట్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీలు బలోపేతం కానున్నాయి.




# పారా బాయిల్డ్ రైస్ మిల్ నిర్మించే స్థలం చుట్టూ ప్రహారీ నిర్మాణం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండల ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సొసైటీ వారు నిర్మించ తలపెట్టిన పారా బాయిల్డ్ రైస్ మిల్ స్థలం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టారు. దీనికి గాను కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇల్లంతకుంట పాక్స్ సొసైటీ వారు 2019లో పారాబాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం కోసం గాను అనంతారం సరిహద్దులో 5 ఎకరాల స్థలాన్ని 65లక్షల విలువలతో అప్పటి చైర్మన్ బి.రాఘవ రెడ్డి స్థలాన్ని కొనుగోలు చేశారు. అంతేగాక రైస్ మిల్ ప్రారంభానికి గాను శిలాఫలకం కూడా వేసి ఆహ్వానితులచే ప్రారంభోత్సవం చేశారు. కానీ పారాబాయిల్డ్ రైస్ మిల్ ఏర్పాటు కాలేదు. కాగా 65లక్షలతో కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూవిస్తీర్ణం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణానికి గాను ప్రస్తుత చైర్మన్ ఆర్.తిరుపతి రెడ్డి ప్రహారీ గోడ నిర్మాణానికి గాను పనులు చేపట్టారు. అందుకు గాను ప్రహారీ చుట్టూ మినీ ఫిల్లర్లు పోస్తూ స్థలం చుట్టూ ప్రహారీ ఏర్పాటు చేయడానికి పూనుకున్నారు. విలువైన భూమి కావడం వల్ల హద్దులుగా ఉన్న దానిని ఇతరులు ఆక్రమించడానికి అవకాశం ఉందన్న నెపంతో సరిహద్దు ఫిల్లర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఏది ఏమైనా పారాబాయిల్డ్ రైస్ మిల్ ప్రారంభించ తలపెట్టిన దానిని ప్రస్తుత కార్యవర్గం పూర్తి చేస్తే బాగుంటుందని మండల రైతాంగం అంటున్నారు.






# హైమాస్ట్ లైట్ ప్రారంభించిన తాజా మాజీ ఎంపిటిసి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎంపిటిసి నిధుల నుంచి లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను తాజా మాజీ



ఎంపిటిసి దుబ్బాక స్వేచ్ఛ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, 11వ వార్డు సభ్యుడు బట్టు నర్సింలు, బిజెపి నాయకులు కొల్లూరి నర్సింలు, నల్ల బచ్చయ్య, ఎన్ఎస్‌యుఐ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను, మద్దికుంట రాజయ్య, జంగం త్రినేత్రం, పలాటి రాజాం తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ తండా అభివృద్ధి కమిటి ఎన్నిక

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

మండలంలోని బామ్లు నాయక్ తండాలోని రాజీవ్ తాండ అభివృద్ధి



కమిటిని గ్రామస్థులు ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇస్లామత్ సమ్మయ్యను గ్రామ అభివృద్ధి కమిటి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సమ్మయ్య ఎంపిక పట్ల గ్రామానికి చెందిన యువకులు ఆయనను సత్కరించి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి కొరకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పై పోలీసుల అవగాహన సదస్సు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో ఆదివారం సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌సి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బ్యాంక్ లావాదేవీల పై అపరిచితుల వ్యక్తుల నుండి ఫోన్‌కాల్స్, లింక్‌లు వచ్చిన వాటిపై నొక్కకుండా జాగ్రత్త పడాలని, బ్యాంక్ ఖాతాలో డబ్బులు మాయమైపోతాయని వివరించారు. ఇదిలా ఉండగా గంజాయి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని, అదే విధంగా గంజాయి తాగుతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూకోట్ టీం అలీం, సంపత్ పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ మల్లాపూర్ ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రాజుకు ఘన సన్మానం

మల్లాపూర్, ప్రభాతవార్త:
మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ రాజు ఇటీవలే అండర్ 12 రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ శ్రేణిటో గెలుపొంది రాష్ట్ర స్థాయిలో పోటీలో పాల్గొని ప్రశంసా పత్రం స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్షవర్ధన్ రాజు క్రీడా రంగంలో గ్రామస్థాయి నుంచి వెళ్లి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నేటి విద్యార్థులు అందరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని హర్షవర్ధన్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎవరు ఏ స్థాయిలో రాణించిన వారికి తప్పకుండా మా ప్రోత్సాహం లభిస్తుందని మా అండ దండలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోట రాజారాం, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, కనక సంజీవ్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, చిప్ప లక్ష్మీరాజం, భూమయ్య, చిప్ప రఘు, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:
కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఆషాడ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని దుర్గామాత ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జువ్వాడి కృష్ణారావు వెంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంతడుపుల నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సుంకెట నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, ఎర్ర భూమయ్య, మరిపెల్లి మల్లయ్య, నూతిపెల్లి రాజం, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా పెద్దపట్నం అగ్నిగుండం మహోత్సవాలు

ఓదెల, ప్రభాత వార్త:
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో పెద్దపట్నం అగ్గిగుండాల మహోత్సవం సందర్భంగా వేద పండితుల మధ్య ఆదివారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ,పుణ్యాహవాచనం, మండప స్థాపన, వీరభద్రారాధన పూజ కార్యక్రమాలతో ప్రారంభమైంది. అదే విధంగా ప్రతి సంవత్సరం డప్పుచప్పుళ్ళ మధ్యలో ఆషారమంతులు శివసత్తుల పూనకాలతో పోచమ్మ బోనాల ఊరేగింపుతో మదనం పోచమ్మ ఆలయానికి పోయి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేసి ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు, ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ అర్చక బృందం ఆలయంలోకివెళ్ళి స్వామివారి విగ్రహాలను పెద్దపట్నం పై పెట్టారు. ఒగ్గుపూజారులు స్వామివారి కథను చెప్పారు. భక్తులు స్వామివారి కథ విని స్వామివారి కృపకు పాత్రులైన్నారు. తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం ఉటుంది. పెద్దపట్నం అగ్నిగుండం మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార్ స్వామి, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఈ మహోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐలు జి. అశోక్ రెడ్డి, ఓంకార్ యాదవ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఆళ్ళ రాజిరెడ్డి, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, బత్తుల రమేష్, దాసరి రాజన్న, డాక్టర్ కె. సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, రాపర్తి మల్లేష్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, మూడెత్తుల శ్రీనివాస్, కర్రె కుమారస్వామి, ఓదెల - 2 సినిమా దర్శకులు అశోక్ తేజ, అసిస్టెంట్ డైరెక్టర్ గిరి, చిత్ర బృందం, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.







# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఎన్‌సిఈఆర్‌టి కామన్ ఎంట్రన్స్‌లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన జగిత్యాల విద్యార్థి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యూకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలో భాగంగా ఆర్ఐఈ పరీక్షలో ఓపెన్ కేటగిరిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి స్టేట్ సెకండ్ ర్యాంకు ఓబిసి కేటగిరిలో తెలంగాణలో ప్రథమ స్థానం సంపాదించాడు. జగిత్యాల పట్టణంలో శ్రీరామ్‌నగర్‌కు చెందిన బడే మనోజ్, జగిత్యాల జ్యోతి హైస్కూల్‌లో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసి అనంతరం బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించాడు. ట్రిపుల్ ఐటీలో ఎంపిసిలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన మనోజ్ తదుపరి ఇంజనీరింగ్ వైపు వెళ్లడానికి ఆసక్తి లేకపోవడంతో విద్యాబోధనపై ఉన్న ఆసక్తితో ఎన్‌సిఈఆర్‌టి వారి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆర్ఐఈ వారుజాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షకు దరఖాస్తు చేసుకొని మన రీజనల్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు, కేరళ,పాండిచ్చేరి లక్ష ద్వీప్‌లో మైసూర్‌లో నిర్వహించే పోటీ పరీక్షకు హాజరయ్యి తెలంగాణ రాష్ట్రం లోని ఏడు సీట్లకు గాను ఓపెన్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో రెండవ ఓబిసి కేటగిరిలో మొదటి ర్యాంకు సాధించాడు.



## రేచపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సారంగాపూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో రేచపల్లి గ్రామంలో ఆదివారం సాయి స్వస్తా వెల్‌నెస్ సెంటర్ వారు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. 200 గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్‌లు జైపాల్‌రెడ్డి, వేణుకదర్ల, సంతోష్, మానస, కేశవ్, జ్యోతి డాక్టర్లు ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించి వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరళ, మాజీ సర్పంచ్ జయల క్ష్మారెడ్డి, నాయకులు ఎండి ఇబ్రహీం, బోడుగం తిరుపతిరెడ్డి, గంగాధర్ నాయక్, బేర మహేష్, బేర కొమురయ్య, శ్రీకాంత్, రాజేశం, మల్లికార్జున్ ,సురేష్, సుంకం వేణు, ఎర్ర శ్రీహరి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సవాలను చిన్నగూడూరులో నిర్వహించాలి

చిన్నగూడూరు,జూలై14,ప్రభాతవార్త
ఈ నెల 22న జరిగే దాశరథి శతజయంతి ఉత్సవా లను చిన్నగూడూరులో నిర్వహిం చాలని చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన గాడిపెల్లి జగన్, జినక శేఖర్, చాగంటి రాజేష్‌లో కోరారు. ఆదివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైద్రాబాద్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాశరథి శతజయంతి ఉత్సవాలను ఆయన స్వగ్రామమైన చిన్నగూడూరులోనే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా చిన్నగూడూరుకు దాశరథి మండలంగా పేరు మార్చాలని వారు కోరారు. హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై దాశరథి సొదరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామస్థులు ఉన్నారు.



# ఒకే పార్టీ... ఒకే సిద్ధాంతం





## - ధర్మరక్షణే ధ్యేయం... పేదల అభ్యున్నతే నా లక్ష్యం
## - కరీంనగర్ గుండెల్లో నిలిచిపోమయేలా పనిచేస్తా
## - కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్,ప్రభాతవార్త:** బతికినన్నాళ్లు ఒకే పార్టీ.. ఒకే సిద్ధాంతంతో పనిచేస్తూ ధర్మ రక్షణే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని, అందుకోసం ఎందాకైనా పోరాడతానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం కరీంనగర్‌లో తాను పుట్టి పెరిగిన కాపువాడకు తొలిసారి విచ్చేసిన బండి సంజయ్ కుమార్‌కు మున్నూరుకాపులు ఘన స్వాగతం పలికారు. కాపువాడలోని ప్రతి గడప వద్ద ప్రజలు బండి



సంజయ్‌కు పూలతో స్వాగతం పలికారు. బాణాసంచా పేల్చి తమ వద్దకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌తో కలిసి దాదాపు కిలోమీటర్ మేరకు ర్యాలీ నిర్వహించారు. నంతరం కాపువాడలోని మున్నూరుకాపు కుటుంబాలన్నీ చందాలు వేసుకుని తొలిసారి తమవద్దకు వచ్చిన బండి సంజయ్‌కు మున్నూరుకాపు సంఘం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల రమేష్, రాధాకృష్ణ, రామచంద్రం, రాజేశ్ తదితరులు కాపువాడలో గడిపిన క్షణాలను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఏకైక నాయకుడు బండి సంజయ్ అంటూ పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. కాపువాడలో పుట్టిన బిడ్డను నేను, కాపువాడను నేను మరిస్తే, నన్ను నేను మోసం చేసుకున్నట్లే అని, ఇక్కడికి కేంద్ర మంత్రిగా రాలే, నా ఇంటిచి వచ్చానని అన్నారు. రాజకీయ జీవితమిచ్చిన వాడ కాపువాడ అని, అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా తొలసారి ఇక్కడి నుండి పోటీ చేసి గెలిచనని తెలిపారు. నేను ధర్మం కోసం పనిచేసేటోడిని అని, ధర్మం కోసం, ప్రజల కోసం ఎంతదాక పోరాడేటోడిని అని, నాపై 109 కేసులు పెట్టిన భయపడలేదని, నన్ను క్రిమినల్‌గా మార్చాలనుకుంటే, ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా నన్ను హోం శాఖ సహాయ మంత్రిని చేశారని అన్నారు. నన్ను కనిపెంచిన కాపువాడలో మొన్నటి ఎన్నికల్లో అత్యధిక ఓట్లు నాకే వేశారని, ఈ గడ్డను నేను మరవనని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉంటూ ఏదో ఒకటి సాధించి తీరుతానని, కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తానని, నేను ఉన్నా లేకున్నఆ మంచి పనులు చేస్తానని, వందేళ్లు బతకాలని కోరుకోవడం లేదని, బతికినన్నాళ్లు ధైర్యంగా, నిజాయితీగా ఉండి పోరాడతానని, పనిచేస్తానని, ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా పనిచేస్తానని పేర్కొన్నారు.

# విశ్వకర్మీయులు సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** విశ్వకర్మీయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సభ్యుల ఆదివారం శాసన మండలి సభ్యులు జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ మాట్లాడుతూ విశ్వకర్మీయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని జీవన్‌రెడ్డిని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హాయంలో పరిశ్రమల శాఖకు అనుసంధానంగా జివో ఎమ్ఎస్ నం.85తో ఏర్పాటు చేసిన విశ్వకర్మ/ విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ ఆ తరువాత కాలంలో అవగాహన లోపిత సంఘాల నాయకులు వ్యక్తుల విజ్ఞప్తులను అనుసరించి వెనుకబడిన తరగతుల శాఖకు అనుసంధానం చేసారని అన్నారు. కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం అయి నిరుపయోగంగా ఉన్నదని అన్నారు. విశ్వకర్మీయుల కుటీర పరిశ్రమలకు 2004 నుండి అమలు అవుతున్న 4వ కేటగిరిలో 10హెచ్‌పి పరిమిత



విద్యుత్ సరఫరాను 20హెచ్‌పి వరకు సడలింపు ఇస్తూ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వెన్నెముకగా ఉన్న విశ్వకర్మ కుటీర పరిశ్రమలకు పూర్తి ఉచితంగా పట్టణ ప్రాంత విశ్వకర్మ కుటీర పరిశ్రమలకు 4వ కేటగిరిలో యూనిట్ ధర 1/-కి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిపల్లి సీపీఐ గ్రామశాఖ నూతన కార్యదర్శిగా తిరుపతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి గ్రామశాఖ భారత కమ్యూనిస్టు పార్టీ నూతన కార్యదర్శిగా కయ్యం తిరుపతిని ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం రోజున గ్రామంలో జరిగిన సీపీఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నట్లు సహాయ కార్యదర్శిగా అనుమాసుల మల్లారెడ్డి, కోశాధికారిగా సందెబోయిన కనుకయ్య, ఏఐఎస్ఎఫ్ బాధ్యులుగా పచ్చిమట్ల రాము, ఏఐవైఎఫ్ బాధ్యులు కయ్యం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం సందెబోయిన ఎల్లయ్య, రైతు సంఘం కోతి కనుకయ్య, మహిళా సమాఖ్య కయ్యం సుజాత, నాగెల్లి కళావతిలను ఎన్నుకోవడం జరిగిందని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు అందె స్వామి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, మండలంలో సీపీఐ కంచుకోట సత్తా మరోసారి చాటాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, మాజీ సర్పంచ్ నాగెల్లి వకుళ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వైద్య సదుపాయం పేద ప్రజలకు అందుబాటులో లేదన్నారు. జిల్లాలో వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన మనోహర్‌రెడ్డికు సన్మానం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లోని మీటింగ్ హాల్లో జరిగిన సమావేశంలో తెలంగాణ గణిత ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జె.మనోహర్ రెడ్డి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రమోషన్ పొందినందుకు తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ భాను ప్రకాష్ రెడ్డి, ప్రదీఫ్ అగర్వాల్, శ్రీధరచార్యులు, కందాల రామయచ్య, కందికొండ శ్రీనివాస్, స్టేట్ మాథ్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జె.వి నర్సింగరావు, ఎర్రబెల్లి అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా బాలరాజు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన రజక సంఘం సమావేశంలో చిగురుమామిడి గ్రామ రజక సంఘం నూతన అధ్యక్షులుగా సింగపురం బాలరాజును ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కాశరాజు ఆంజనేయులు, ప్రదాన కార్యదర్శిగా ఉల్లెంగుల సదానందం, కోశాధికారిగా గూడెం సదానందం, సహాయ కార్యదర్శిగా బైండ్ల సదానందం, గౌరవ అధ్యక్షులుగా గూడెం రాజులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎనికైన సింగపురం బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, అధ్యక్షుడిగా ఎన్నుకున్న రజక సంఘ కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపాడు. రజక సంఘ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం లక్ష్మి, కాశరాజు వెంకటమల్లు, ఉల్లెంగుల తిరుపతి, పాపయ్య, ఉల్లెంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అరెస్టులు అప్రజాస్వామికం

## పల్లె సంతోష్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్మెట్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులను, నిరుద్యోగ నిరసనలో భాగంగా ముందస్తు అరెస్టులలో భాగంగా ఆదివారం రాజాపేట మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ని ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ, సమయం ఏమాత్రం కూడా నిరుద్యోగ సమస్యల మీద చర్చించడానికి లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ సంఘాలతో చర్చలకు అవకాశం ఇవ్వడమే కాకుండా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు పరచాలని డిమాండ్ చేశారు. అక్రమ



అరెస్టును బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేశ, సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్లు ఖండించారు. సంఘీభావం తెలిపిన వారిలో రాజాపేట పట్టణ అధ్యక్షులు బెదిదె వీరేశం, నరసాపురం మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, కొండేటి చెరువు మాజీ సర్పంచ్ చెరుకు కనకయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పండు యాదవ్ అన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్టు పర్యటనకు వెళుతుండడంతో అడ్డుకుంటామని తెలిసి బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చలేదని, ఎక్కడ పర్యటించాలన్న భయంతో ముందస్తు అరెస్టులు చేసి పర్యటించే దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీకాంత్, బీజేపీ



మండలాధికార ప్రతినిధి కందుకూరి వేణు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు భోగీకర్ శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు భోయిని కృష్ణ, బోయిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బోనాల జాతర

### -పోచమ్మ, మైసమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ఆషాడ మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆనవాయితీ ప్రకారం ప్రథమంగా పోచమ్మ తల్లికి బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం రైతు బజార్లోని మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తు బోనాలతో, శివసత్తుల పూనకాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ, మైసమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పోచమ్మ, మైసమ్మ దేవతలను



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఎమ్మెల్యే కుంభంకు స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్ల పల్లి, బీసీ కాలనీలో మొహరం(పీర్ల) పండుగ సంబరాల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలిసి ఆడారు. మొహారం పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ కొడుకు కూర శివ ప్రసాద్ మరణించిన విషయం తెలియడంతో భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శానిటేషన్ పనులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పేరుపోయిన చెత్త చెదారంను మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం క్రీడాకారులు, వాకర్స్ల కోసం జూనియర్ కళాశాల మైదానంను కార్మికులచే శుభ్రం చేయిస్తామన్నారు. కళాశాల మైదానంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. త్వరలోనే కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు.. క్రీడాకారులు కోళ్ల గంగాధర్, వెలిగి సురేందర్, నాగార శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్లకు చీరలు పంచిన లక్ష్మయ్య

తిరుమలగిరి ప్రభాతవార్త:

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెసన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి లక్ష్మయ్య వ్యవసాయ మార్కెట్లో పనిచేసే 23 మంది స్వీపర్లకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామేలు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకొని ప్రజలకు సేవ చేయాలని కోరారు.

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



గ్రూప్ 2, గ్రూప్ 3, డీఎస్సీ పోస్టులను పెంచి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు చేసినటువంటి ధర్నాకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా యువ మోర్చా నిరంతరం నిరుద్యోగులకు మద్దతుగా కార్యక్రమాలు చేస్తున్నామని, ఆదివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఉండడంతో ఉదయం నాలుగు గంటలకే ఇంట్లో ఉండగానే ముందస్తు అరెస్టులు చేయడంతో మండలాలలో కార్యకర్తలను నిర్బంధించడం వల్ల ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్పటికైనా నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా యువమోర్చా నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిరంతరం ఉద్యమాలు చేస్తుందని పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో యువ మోర్చా భువనగిరి మండల అధ్యక్షుడు దూసరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా నాయకులు గజ్జి నరేష్, మండల ఉపాధ్యక్షులు ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ ఉన్నారు.

## చిన్నేరు వాగు బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నందనం సిరివేణి కుంట గ్రామాల మధ్య గల చెన్నేరు వాగు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడుతూ.. సంవత్సర కాలం నుండి పనులు నత్తనడక నడుస్తుండడంతో రైతులకు, ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వర్షాలు పడి వాగులోకి నీళ్ల వస్తే రాకపోకలు పూర్తిగా బంద్ అవుతాయని, రైతుల ఇబ్బందులు గమనించి భువనగిరి ఎమ్మెల్యే చొరవ తీసుకొని బ్రిడ్జి పనులు పున: ప్రారంభించి, అధికారులచే త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మల్లేశం, ఎల్లంల వెంకటేశం, జిట్టా అంజిరెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కొల్లూరి సిద్ధు రాజు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షలు నెరవేర్చేందుకు రామగుండం రచ్చబండ

## - హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం
## - రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రశ్నిస్తామని, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారని, రామగుండం నియోజక వర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలైన మహిళలకు 2500 రూపాయల, రైతు భరోసా 15వేలు, వృద్ధులకు 4వేలు, వికలాంగులకు 6వేలకు పెంపు రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తదితర హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు బ్లాకుల వేలం నిర్ణయాన్ని సింగరేణి పట్ల వారి విధానాన్ని ఎండగట్టి రచ్చబండ కార్యక్రమం తీర్మాణాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోట్లాడే పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన స్వరాష్ట్ర సాధన కోసం బిఆర్ఎస్ వ్యవస్థాపకులు, తొలి సిఎం కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో అలు పెరగని పోరాటం సాగించి, ఎన్నో కేసులు ఎదుర్కొని జైలు జీవితం సైతం అనుభవించానని గుర్తు చేశారు. రామగుండంలో నియోజక వర్గంలో తాను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలన సాగించిన సమయంలో నియోజక వర్గ ప్రజల దశాబ్దాల కల మెడికల్ కళాశాలను తీసుకు రావడం జరిగిందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పునర్వైభవం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య, బాదె అంజలి, అడ్డాల గట్టయ్య, జనగామ కవిత సరోజిని, నాయకులు జెవి రాజు తదితరులున్నారు.






# ప్రజలు వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

## - కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, బాలరాజ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజలు వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని రామగుండం 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్‌లు అన్నారు. ఈ మేరకు ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు ఆదివారం సందర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులతో కలిసి వివరించారు. నీటి తొట్టిల్లో చాలా రోజులుగా నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. డివిజన్లలో పారిశుద్ధ్య పనులు చేయించడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం, మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు చర్యలు చేపడితే విష జ్వరాలు ప్రబలకుండా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాల్లో 44వ డివిజన్‌లో డాక్టర్ షాదిక్ పాషా, ఎఎన్ఎం శశికళ, ఆశా వర్కర్ స్వర్ణ, ఆర్‌పి రాజేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు మల్లేశ్వరీ, శోభ, కాంగ్రెస్ నాయకులు పంజా శ్రీనివాస్, ముస్కె శ్రీనివాస్, పీక అరుణ్ కుమార్, సిరిపురం మహేష్, సూపర్ వైజర్ ఉమా మహేష్, 42వ డివిజన్‌లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథం, ఎఎన్ఎంలు స్వప్న, పద్మ, సరస్వతీ, మున్సిపల్ సూపర్ వైజర్ యూసఫ్, అంగన్‌వాడీ టీచర్లు ఉమారాణి, రాజేశ్వరీ, రాధా, ఆర్‌పి పద్మ, వాసవి, స్రవంతి, రాజేశ్వరీ, డ్రైన్ క్లీనర్ కొమురయ్య తదితరులున్నారు.





# కరాటేలో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని కేకేఆర్ ఉప్పల్‌లో ఆల్ ఇండియా కుంగ్ ఫూ అసోసియేషన్ నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుంచి మంకీ ఫిస్ట్ కుంగ్ ఫూ అకాడమీ నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. హర్షవర్ధన్, అభినయ్ రెండు గోల్డ్ మెడల్స్ కటా విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందారు. విద్యార్థులను మాస్టర్ సతీష్ ప్రత్యేకంగా అభినందించారు.



పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# నూతన రోడ్డును నిర్మించండి

## - ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి రాజారత్నం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి పోతనకాలనీ వరకు నూతన రోడ్డును నిర్మించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం డిమాండ్ చేశారు. ఆదివారం ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి పోతనకాలనీ వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోడ్డు గుండా నిత్యం కార్మికులు తమ విధులకు వెళ్తున్న తరుణంలో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు గుంతల మయంగా మారిందని, వీధి దీపాలు లేక ప్రమాదాలు సైతం సంభవిస్తున్నాయని, ఈ ఘటనలో కార్మికులు గాయపడటం, ప్రాణాలను సైతం కొల్పోయే పరిస్థితి ఏర్పడిందని, సింగరేణి యాజమాన్యం నూతన రోడ్డుతోపాటు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి యాజమాన్యం స్పందించకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యత

## - రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యతని, భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు అందరూ నడుం బిగించి మొక్కలు విరివిగా నాటి, వాటిని సంరక్షించాలని రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామంలో కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నిర్వహకులు కందుల సాగర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటారు. తన తండ్రి మరణానంతరం వారి పేరు మీద కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్న సాగర్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుల రవీందర్, సందెల మల్లయ్య, ముక్కెర మల్లయ్య, భూపల్లి రాజేశం, ముక్కెర రాములు, ముక్కెర గంగయ్య, బరుపటి నారాయణ, బోడకుంట సుభాష్, రాణా ప్రతాప్, అభిషేక్, విద్యా సాగర్, అమర్, మొట పలుకుల సురేష్, లగిశెట్టి సాగర్, కిషన్, తిరుపతి, లత, వందన, మాధవి తదితరులున్నారు.



## నేటి నుండి పారిశుద్ధ్య వారోత్సవాలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

సీజనల్ వ్యాధులు గ్రామాల్లో రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సోమవారం నుండి వారం రోజుల పాటు మండలంలో పారిశుద్ధ్య వారోత్స వాలు నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలానికి చెందిన ప్రత్యేక అధికారి నిర్వహణలో అన్ని గ్రామాలలో యుద్ధప్రాతిపదికన వారం రోజుల పాటు పారిశుద్ధ్య వారోత్స వాలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం అడపదడప వర్షాలు పడుతున్న నేపథ్యంలో దోమలు కూడా తమ ప్రతాపాన్ని చూపుతున్న ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య వారోత్స వాలకు ప్రాముఖ్యత ఏర్పడింది. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరాలు వెలుగులోకి రావడంతో జిల్లా అంతట ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా అన్ని గ్రామాలలో మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, అలాగే ప్రతి ఇంటిలోని మంచినీటి బావిలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, దోమలు ఆవాసం ఏర్పాటు చేసుకోకుండా అన్నింటిని శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను అధికారులు చేపట్టనున్నారు. మండలంలో ఇప్పటికే అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రాముఖ్యతను ఇచ్చారు. అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మురికి కాలువలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను తీసుకున్నారు. ఎంపిడివో శశికళ, పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ అందరిని అప్రమత్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ అవగాహన పరుస్తూ రక్త నమూనాలను సేకరిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి చూపు

-- సాంబయ్య చూపు సజీవం....

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి ఆకుల సాంబయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఓదెల సర్పంచ్ గా ఉండి క్రితం 150 పైగా నేత్రదానాలకు ప్రోత్స హించిన మహేందర్ తండ్రి సాంబయ్య నేత్రదానం చేయడానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మచారికి తెలుపగా కరీంనగర్ ఎల్విపి టెక్నిషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య, మాజీ సర్పంచ్ ఆకుల ఉదయాదేవి, కుమారుడు సంజయ్ (కరీంనగర్ ఎంపిడివో) కోడలు రమ, కుమారుడు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కు, పాల్గొన్న క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, అల్లం సతీష్, సంతోష్ నివాళులు అర్పించి అభినందనలు తెలిపారు. అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి జాతీయ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, పృథ్వీరాజ్, నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

## గూడూరు లో ఘనంగా భీరన్న బోనాలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో భీరన్న బోనాలు ఆదివారం వైభవంగా జరిగాయి. కురుమ మహిళలు తమ ఇంటి నుండి బోనం (నైవేద్యాలు) తీసుకోని కురుమలు డప్పుచప్పుళ్ళు, డోలు వాయిద్యాల మధ్య శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, నృత్యకారులతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. భీరన్న దేవతలకు నైవేద్యాలు సమర్పించి కోరిన కోరికలు నేరవేర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్ద మనుషులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన ఆల్ బిసి మైనార్టీ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



హైదరాబాద్ ఆఫ్జల్ గంజ్ లోని సెంట్రల్ లైబ్రరీలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన డాక్టర్ రియాజ్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ సంఘాల నాయకులు, రియాజ్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా ఆల్ బిసి మైనార్టీ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ శుకురోద్దీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్, జాతీయ కోశాధికారి ఖజామియా, జాతీయ కార్యదర్శి మహమ్మద్ నసీరోద్దీన్ లు పాల్గొని చైర్మన్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీల అభివృద్ధికి గ్రామస్థాయిలో లైబ్రరీలో ఏర్పాటుకు కృషి చేయాలని చైర్మన్ ను కోరారు. దీనికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## లబ్దిదారులకే నేరుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు ఆదివారం రోజున నేరుగా వారి స్వగృహాల్లో అందజేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదవారు కార్పోరేట్ ఆసుపత్రిలో అప్పులు చేసి చికిత్స పొందిన అనంతరం వారికి చేదోడు వాదోడుగా ప్రభుత్వం కొంత మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి రూపంలో ఇచ్చి ఆదుకుంటుందని అన్నారు. అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన పథకం సీఎం రిలీఫ్ ఫండ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్‌సింగ్, నాయకులు పొన్నం సంపత్, కాంతాల మహిపాల్‌రెడ్డి, మైనార్టీసెల్ ఎండీ షాబొద్దిన్, గ్రామశాఖల అధ్యక్షులు వంగ కనుకయ్య, ఎనగంధుల లక్ష్మన్, కుతుబుద్దీన్, నాయకులు కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, చందబోని సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుడు బుర్ర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అదివారం గౌడ యువజన సంఘం ఆద్వర్యంలో వారి కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అద్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, యువజన సంఘం అద్యక్షులు బొడిగె గంగరాజు, గౌరవ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, చేపూరి సత్యనారాయణ, బొడిగె ప్రవీణ్, బుర్ర హరీష్, బొడిగె శ్రీనివాస్, బొడిగె సాయిక్రిష్ణ, బొడిగె శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

## చలో సెక్రటేరియట్

...బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

చింతపల్లి,14జులై,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెక్రటేరియట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం సందర్భంగా చింతపల్లి బిజెపి నాయకులును ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటని,రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనం అని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు అన్నారు.ఆదివారం చింతపల్లి మండలంలో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టు అయినవారిలో బిజెపి చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్, యువమోర్చా నాయకులు గజ్జె అభినవ్,సోమరాజు ప్రదీప్‌కుమార్, మహేందర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## గంజాయిని అరికట్టడంలో అధికారులు విఫలం

మునుగోడు,14జులై,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గంజాయి,కొకెన్ లాంటి మాదక ద్రవ్యాలను అరికట్టడంలో పోలీస్ పంచాయతీ అధికారులు విఫలం అయ్యారని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం మునుగోడు పట్టణ సిపిఐ నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు ,యువత గంజాయిలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మత్తులో తూగిపోతున్నారని,వాటి అరికట్టాల్సి న పోలీసులు, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.పట్టణంలో అనేక కిల్లి కొట్టుల్లో గంజాయితోపాటు గుట్కా,పాన్‌పరాగ్‌లు సప్లై చేస్తున్నారని,గ్రామ చివరి ప్రాంతంలో యువత బైకులపై సంచరిస్తూ మహిళలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని,వీరిపై నిఘా పెట్టాల్సి న బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు.ఇటీవల పోలీస్ స్టేషన్‌లో గంజాయికి బానిసలైనవారు స్వైరవిహారం చేశారన్నారు. సిపిఐ జిల్లా కౌన్సి ల్ సభ్యులు సురిగి చలపతి ,మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఈ సమావేశం ఎండి జానీ అధ్యక్షతన జరుగగా, మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న, రేవల్లి అంజయ్య, పాలకూరి యాదయ్య, దుబ్బ సైదులు,మునుగోటి లింగస్వామి, ఎల్లస్వామి, గడ్డం నరేష్,బోయపర్తి యాదయ్య,దుబ్బ ప్రమోద,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### - వార్డెన్ రవీంద్ర స్వామి

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చందుర్తి సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి



అన్నారు. ఆదివారం సంక్షేమ వసతి గృమంలో విద్యార్థులకు బగారా రైస్ అందజేశారు. విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. సంక్షేమ వసతి గృమంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ ప్రమాదంలో రెండు పాడి గేదెల మృతి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఆదివారం రెండు పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన తర్రె లక్ష్మణ్‌కు చెందిన రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి.



వీటి ధర రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు. పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన సమస్యను పట్టించ ుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. 20 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలను ఇప్పటి వరకు మార్చకపోవడంతో స్తంబాలు చెడిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. పొలంలో కరెంట్ స్తంబాలు కిందకి వంగి వైర్లు కిందకి వేలాడుతూ చాలా ప్రమాదంగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి, పాత స్తంబాల స్థానంలో నూతన స్తంబాలను ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రైతుకు నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

## క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం

చందుర్తి, ప్రభాతవార్త.

క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని చందుర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో చందుర్తి ప్రీమియర్ లీగ్ (సిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. క్రీడలకు నాయకులు తమవంతుగా ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల పర్శ రాములు, అంజిబాబు, రవీందర్ రెడ్డి, రాజు, మ్యాకల గణేష్, ధర్మపురి శ్రీనివాస్‌తోపాటు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్ అప్‌గ్రేడ్ చేయండి

### - ఉప ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ విజ్ఞప్తి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద గల స్టేషన్‌ను 132/33కెవి సబ్ స్టేషన్‌గా అప్ గ్రేడ్ చేయాలని తెలంగాణ ఉప



ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు ఆదివారం జ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. లోవోల్టేజీ, ఓవర్ లోడ్ కారణంగా రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## క్రీడాకారులకు పండ్ల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్



సభ్యులు మ్యాకల పర్శ రాములు ఆదివారం పండ్లను పంపిణీ చేశారు. అలాగే క్రీడల కోసం రూపాయలు 5వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించాలని, అందుకు తమవంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నక్క యాకుబ్, అక్షయ్, మొకిలే విజయేందర్, మోసిన్, గడ్డం అనిల్ తదితరులున్నారు.

## మొహరం వేడుకల్లో విషాదం...

### -- పెద్దపులి వేషం వేసి యువకుడు గుండెపోటుతో మృతి

మల్యాల, ప్రభాత వార్త:

మొహరం పండుగ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో విషాదం నెలకొంది. మొహర్రం సందర్భంగా ఆనావాయితీగా వస్తున్న పీర్ల పండుగను మల్యాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు తమ మొక్కులను పలు వేషధారణలలో తీర్చుకోవడం జరుగుతుంది. ఆదివారం బిక్కం లక్ష్మణ్ (25) యువకుడు పులి వేషధారణలో తమ తోటి స్నేహితులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అయితే ఒకసారిగా ఆయనకు ఛాతి నొప్పి రావడంతో ఇంటికి వెళ్ళిపోయాడు. పులి వేషధారణలో గ్రామంలో సందడి చేసి ఇంటికి వచ్చి ఛాతిలో నొప్పి వచ్చిందని చెప్పగానే వెంటనే అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలో యువకుడు మృతి చెందడంతో మల్యాలలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మొహరం వేడుకల సందర్భంగా నిర్వహించే పులి వేషధారణలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారగా మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.





# వేములవాడ వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన



రాయిశెట్టి భూదమ్మ, కొండ్రా కాంతమ్మ, గెల్లు ప్రదీప్, ఐత రాజమణి, దాసారపు కనకమ్మల కుటుంబాలను ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకోని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ షకీల్ ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మడుగూరి సమ్మిరెడ్డి, ప్రభాకర్, ప్రకాష్, శ్రీధర్, లోకేష్, చందు, కుమారస్వామి, వంశీతో పాటు ఉన్నారు.

## అంతరాయం లేకుండా కరెంటు సరఫరా కి బే ఎక్స్టెన్షన్ పనులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల విద్యుత్ ఉప కేంద్రం నుండి వ్యవసాయ రంగానికి వినియోగదారులకి మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు గాను బే ఎక్స్టెన్షన్ మరమత్తు పనులను నిర్వహిస్తున్నట్లు మల్యాల ఎలక్ట్రిసిటి అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ బాలలింగం తెలిపారు. తరుచూ వివిధ కారణాల చేత అంతరాయం కలవడం వల్ల వినియోగదారులకు అసౌకర్యం కలుగుతున్న దృష్ట్యా మల్యాల ఉప కేంద్రం నుండి ఇకపై ఎటువంటి జాప్యం లేకుండా అన్ని విద్యుత్ ఫీడర్లకు నాణ్యమైన సకాలంలో విద్యుత్ సరఫరాను అందించేందుకుగాను ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీని వలన సోమవారం రోజు మల్యాల 33/11 కెవి విద్యుత్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నందున సహకరించాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలలింగం కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగి వీరస్వామి గుండెపోటుతో మృతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన పెరిక వీరస్వామి ప్రభుత్వ ఉద్యోగిగా గత కొన్ని సంవత్సరాలుగా ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోగా విధులు కొనసాగిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎస్ఆర్ఎస్‌పి శాఖకు బదిలీ అయి లస్కర్ గా విధులు నిర్వహిస్తుండగా ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. భార్య జ్యోతి, కూతుళ్ళు హన్సిక, హర్షితతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసిమెలిసి ఉన్న వ్యక్తి తెల్లవారేసరికి గుండెపోటుతో మరణించడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరును చూసి గ్రామస్థులు కన్నీరు... మున్నీరు గా విలపించారు. వీరస్వామి మృతి పట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది ప్రగాఢభూతి తెలిపారు.

# మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**- ముత్తారం మండల ప్రత్యేకాధికారి ఆర్.రవీందర్**

ముత్తారం, ప్రభాతవార్త.

వర్షాకాలం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే దృష్ట్యా పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ముత్తారం మండల ప్రత్యేకాధికారి ఆర్.రవీందర్ సూచించారు. ఆదివారం ముత్తారం మండలంలోని సర్వారం, పోతారం, దరియాపూర్ గ్రామాలను ఆయన సందర్శించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఆయన పరిశీలించి గ్రామ ప్రత్యేక అధికారులకు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయించాలని, కాలువల్లో పూడిక ఎప్పటికప్పుడు తీయించి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, నీరు నిల్వ ఉంటే తొలగించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి, వారికి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపిఓ వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ మోసాలు... గంజాయి పై ఉక్కుపాదం మోపుతాం

**-- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

మల్యాల, ప్రభాత వార్త:

సైబర్ మోసాలు... గంజాయి పై ఉక్కుపాదం మోపుతామని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం విలేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ... వివిధ మోసపూరిత యాప్‌లకు ఆకర్షితులు కావద్దని, సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని అన్నారు. అంతేకాకుండా గంజాయి క్రమ విక్రయాలతో పాటు సేవించే వారిపై గట్టిగా నిఘా పెడుతున్నామని, గంజాయి మత్తులో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. సైబర్ మోసాలు, గంజాయిపై పోలీసులకు సమచారాం అందించాలని ఆయన కోరారు. కొండగట్టు పుణ్యక్షేత్రం అడ్డగా చేసుకోని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వ్యక్తులు అయినా చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై మండలంలో ప్రతి గ్రామాలలో ప్రజలకు సైబర్ మోసాలు, గంజాయి నివారణ కొత్తచట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా మల్యాల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని బెదిరింపు చర్యలకు పాల్పడే వ్యక్తులు అనుమానస్పందంగా తిరిగే వ్యక్తులు, చైన్ స్నాచింగ్ పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి గురంచి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.




# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ పట్ల హర్షం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆశాకానంటి భూమి మీదకు వచ్చి జీవనోపాధి పొందుతున్న 40లక్షల మంది గీత కార్మికుల బాధలను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం పేరుతో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పనిముట్ల పంపిణీ చేయడం పట్ల పెద్దపల్లి తెలంగాణ గీత పారిశ్రామిక సంఘం జిల్లా ప్రధాన కార్యదరి ్శ భూషణవేణ సురేష్ గౌడ్, నాయకులు బండారి సునీల్ గౌడ్, రేగుండ సురేష్ గౌడ్, పడాల సతీష్ గౌడ్, తిర్రి రాజు గౌడ్, త్రినేష్ గౌడ్, దిలీప్ గౌడ్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గీత కార్మికుల కొరకై కార్పొరేషన్ ద్వారా జీవనోపాధికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.

# ముదిరాజ్‌లను బిసి ఎలో చేర్చాలి

**- జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఎలో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బల్ల సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మత్స్య సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ పదవీ ముదిరాజ్‌లకే ఇవ్వాలని, మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మత్స్య సహకార సంఘాల ఫెడరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని, రాజకీయంగా పదవుల పంపకాల్లో ముదిరాజ్‌లకు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని సమావేశంలో తీర్మాణించారు. సమావేశంలో వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, రాగినేడు, చీకురాయి సొసైటీ అధ్యక్షులు గుర్రాల లింగయ్య, పిడుగు రవి, ముదిరాజ్ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు గరిగంటి నరసింహా రాజు, తీగల ధర్మపురి, కందుల రాజేందర్ తదితరులున్నారు.



# బోనాల మహోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యేతోపాటు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ నాయకులున్నారు.



మంథని వార్త

# ఓదెలలో బాంబు స్క్వాడ్ తో తనిఖీలు

**-- మల్లన్న ఆలయంలో బందోబస్తు**

**-- ఎస్ఐ అశోక్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఏజి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధీ పెద్దపల్లి జిల్లా పోత్కపల్లి



పోలీస్ స్టేషన్ పరిధీలోని వివిధ గ్రామాలలో నెలవారి తనిఖీలలో భాగంగా ఎస్ఐ జి. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాంబు స్క్వాడ్ బృందంతో బ్రిడ్జీలను, రహదారులను, కల్వర్టులను తనిఖీ నిర్వహించారు. అలాగే ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో పెద్దపట్నం మహోత్సవ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును పకడ్బందీగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

# ప్రగతి యువజన సంక్షేమ సంఘం నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రగతి యువజన సంక్షేమ సంఘం ఆదివారం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షుడిగా బాలసాని చిన్న కుమారస్వామి గౌడ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పబ్బు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తోడేటి సుందర్, పబ్బు



జనగ్, కోశాధికారి కొండి కరుణ్, గౌరవ అధ్యక్షులుగా బాలసాని దేవేందర్ గౌడ్, కమిటి సభ్యులు, వ్యవస్థాపకులు పబ్బు సతీష్ గౌడ్, తాళ్ళ నవీన్, పచ్చిమట్ల కుమారస్వామి, పబ్బు లక్ష్మణ్, మండ చరణ్ గౌడ్, ఈటల రమేష్, తోడేటి అశోక్, తోడేటి కుమార్, క్రాంతి, పులికంటి ప్రభాకర్, దుంపల సతీష్, బూడిద సురేందర్, బాలసాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని బియ్యం దందా

-పేదల బియ్యం దళారుల పాలు

-చౌకదందాలో పెరుగుతున్న దళారులు

-రేషన్ షాపుల వద్ద యదేచ్ఛగా కొనుగోళ్లు

-మామూళ్ల మత్తులో యంత్రాంగం

-టాస్క్‌ఫోర్సు దాడులు జరిగితే తప్పా కనిపించని తనిఖీలు



పరకాల- ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా వాటిని రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు. పేదల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి బయటి మార్కెట్‌లో అధిక ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు దాడులు జరుపుతున్నా అక్రమాలను అడ్డుకోలేక పోతున్నారు. అర్ధరాత్రి పూట డీసీఎంలు బొలెరో వాహనాల్లో యదేచ్ఛగా రవాణా సాగుతున్న ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుంది. ప్రభుత్వం మారిన పిడిఎస్ బియ్యం రవాణా మాత్రం ఆగడం లేదని పలువురు వాపోతున్నారు. పేదలకు పంపిణీ కావాల్సిన ప్రజా పంపిణీ బియ్యం అక్రమార్కులకు ఆదాయపు వరుసగా మారింది. రైస్ మిల్లర్ల అక్రమ సంపాదనకు దాళారులు తోడవడం వారికి ప్రభుత్వ యంత్రాంగం సైతం మామూళ్ల మత్తులకు అలవాటు పడడంతో చౌక దందాతో కాసులు సంపాదిస్తున్నారు. పౌర సరఫరా శాఖ ద్వారా అందిన బియ్యాన్ని బయట మార్కెట్లోకి రైస్‌మిల్లర్లు అమ్ముకొని పిడిఎస్ బియ్యాన్ని కొనుక్కొని రిస్లైకింగ్ చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు వారికి దళారులు తోడవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా కొనసాగుతుంది. దీంతో దళారుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది.

**-మామూళ్ల మత్తులో యంత్రాంగం....**

పేదలకు పంపిణీ కావాల్సిన బియ్యం అక్రమ సంపాదనకు అలవాటు వద్ద అక్రమార్కులకు పౌరసరఫరాల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మామూళ్ల మత్తుకు అలవాటు పడడంతో యదేచ్ఛగా రేషన్ షాప్‌ల వద్ద కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసుకుని స్థానికంగా ఇండ్లు అద్దెలకు తీసుకొని డంపు చేసుకుంటూ అర్ధరాత్రి పూట రవాణా చేస్తున్నారు. పేదల వద్ద 10 నుండి 13 రూపాయల వరకు కిలో బియ్యం తీసుకొని మిల్లర్లకు లేదా మహారాష్ట్రాకు తరలించి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల అధికారులు మాత్రం అప్పుడప్పుడు ఫిర్యాదులు వచ్చినప్పుడు డీలింగ్ జరుపుకొని నామమాత్రంగా పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసులు జరుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**కోళ్ల ఫారాలకు తరలింపు....**

రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి సరిహద్దులు దాటిస్తున్నారు. బియ్యం స్మగ్లర్లు చట్టానికి చిక్కకుండా ఎప్పటికప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. మొక్కజొన్నలకు అధిక ధర ఉండటంతో రేషన్ బియ్యాన్ని వినియోగిస్తున్నారు. మిల్లుల్లో నూకలుగా మార్చి లిక్కర్ కంపెనీలు, కోళ్ల ఫారాలకు తరలిస్తున్నారు. వివిధ గ్రామాలలో లబ్దిదారుల నుంచి రేషన్ బియ్యం 10 రూపాయలకు కొని కోళ్ల ఫారం యజమానులకు 17 రూపాయలకు అమ్ముతున్నారు. గ్రామాల్లోని కొంత మంది కిరాణాషాపుల యజమానులు కిలో బియ్యాన్ని రూ.13కు కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ షాపుల నుంచి నేరుగా ఆటోల్లో నింపుకొని కోళ్ల ఫారాలను తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

**-దాడులు నిర్వహించినా ఆగని రవాణా....**

టాస్క్‌ఫోర్సు అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తూ కేసులు పెడుతున్నా ఎలాంటి భయం లేకుండా అక్రమార్కులు దందాను కొనసాగిస్తున్నారు ఇటీవల టాస్క్‌ఫోర్సు అధికారులు చర్లపల్లి గ్రామంలో ఓ వ్యాపారి ఇంట్లో సోదాలు చేసి రవాణాకు సిద్ధంగా 200 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. 200 క్వింటాళ్ల బియ్యం వ్యాన్‌లో తరలిస్తుండగా తనిఖీ చేసి అధికారులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహిస్తే తప్పా స్థానిక అధికారులు అక్రమ బియ్యం రవాణాను అడ్డుకున్న దాఖలాలు ఎక్కడ లేవు. దీంతో స్థానిక అధికారుల సహకారాలు అక్రమార్కులకు అందుతున్నాయన్నా ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు నిఘా పెట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సమర్థవంతంగా కాంపౌండ్‌వాల్, సర్వే పనులు - కమిటీ ఏర్పాటు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త :



వైస్‌ఛాన్సలర్ ఇన్‌చార్జి వాకాటి కరుణ ఆదేశాల మేరకు కేయూ అధికారులు కాంపౌండ్ వాల్, విశ్వవిద్యాలయ ల్యాండ్స్ సర్వే పనిని ఆదివారం మొదలుపెట్టారు. ఇందులో భాగంగా రిజిస్టర్ ఆచార్యపి.మల్లారెడ్డి డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, బిల్డింగ్ డివిజన్ సిబ్బందితో జిల్లా అధికారులు ఆర్డీఓ, ఎమ్మార్వోతో శనివారం సమావేశం అయ్యారు. ఆదివారం ఉదయం క్యాంపస్ పరిసరాల్లోని కుమార్‌పల్లి గుండ్లసింగారం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతంలో సర్వేను పూర్తిచేశారు. కాంపౌండ్ వాల్, సర్వే పనులు సమర్థవంతంగా చేయడానికి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయడానికి వైస్‌ఛాన్సలర్ ఇన్‌చార్జి వాకాటి కరుణ ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య టి.మనోహర్, బిల్డింగ్ డిజైన్ పూర్వ అభివృద్ధి అధికారి ఆచార్య వి.రామచంద్రం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, లీగల్‌సెల్ డైరెక్టర్ ఆచార్య ఎం.శ్రీనివాస్, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవరెడ్డి, యూనివర్శిటీ ఇంజనీర్ పి.రామయ్య, బిల్డింగ్ డివిజన్ సూపరింటెండెంట్ ఎం.సునీల్‌కుమార్, కన్వీనర్‌గా కమిటీ నియామకం జరిగిందని వెల్లడించారు.

## ముదిరాజ్ మహాసభ నాయకుల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాయపర్తి, జూలై 14 ప్రభాతవార్త :

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద ముదిరాజులు వారి చిరకాల వాంఛ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్‌తో ప్రభుత్వానికి ముదిరాజ్ మహాసభ తరుపున పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ ఈసందర్భంగా ఈనెల 15నుంచి 20వ తేదీ వరకు ప్రతీ మండలకేంద్రంలో రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించడం జరుగుతుందన్నారు.



కార్యక్రమంలో జిల్లా సొసైటీ డైరెక్టర్ చెవ్వు కాశీనాథ్ ముదిరాజ్, మండల టీఆర్ఎంఎస్ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల మెపా ఉపాధ్యక్షులు షాపురం సాయిలు, మైలారం సొసైటీ అధ్యక్షులు బోయిన కుమార్, జగన్నాథ్‌పల్లి సొసైటీ అధ్యక్షులు నారబోయిన యాకయ్య, బురహాన్‌పల్లి సొసైటీ అధ్యక్షులు జంగిలి నరేష్, గన్నారం సొసైటీ అధ్యక్షులు గూడెల్లి వెంకటయ్య, కుక్కల రాములు, రామ్మూర్తి, గొడుగు యాకయ్య, ముద్రబోయిన భిక్షపతి, బోయిని కొమురయ్యతోపాటు మండలానికి చెందిన ముదిరాజ్‌సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జులై 19న హన్మకొండ నుండి అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

ప్రభాతవార్త- బాలసముద్రం:

అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త. గురు పౌర్ణమి సందర్భంగా జులై 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ఆర్టీజీ వరంగల్-1 డిపో ఏర్పాటు చేయడము జరిగింది. సర్వీసు నెంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు జులై 19న మధ్యాహ్నము 3గంటలకు హన్మకొండ బస్టాండు నుండి బయలుదేరి జులై 20వ తేది ఉదయం 6గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము, మధ్యాహ్నం 1గంటలకు నెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 7గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత జులై 21/07/2024వ తేది మధ్యాహ్నము అరుణాచలం నుంచి బయలుదేరి 22/07/2024 తేది ఉదయము శ్రీజోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుందని అక్కడ దర్శనానంతరం హన్మకొండకు చేరుకుంటుందని అరుణాచలగిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీజీఎస్ ఆర్టీసి అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500గా పిల్లలకు రూ.3000గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోకు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తుంది. పౌర్ణమి సందర్భంగా అరుణాచలగిరి ప్రదక్షిణకు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ ఆర్టీసి వరంగల్-1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి. ఈ టూ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్‌లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఈ అరుణాచలగిరి ప్రదక్షిణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500గా పిల్లలకు రూ.3000గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హన్మకొండ, కాజీపేట, చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్‌తో పాటు సమీప టీజీఎస్‌ఆర్టీసి రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9866373825, 7382855492 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని టిజీఎస్ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:



తెలంగా ణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కోఆర్డినేషన్ కన్వీనర్ గోదుమల కుమారస్వామి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కళాకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, మేదావులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఉద్యమాన్ని నిర్మించి ఆత్మబలిదానాలతో నాటి ప్రభుత్వం అణచివేతను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధిస్తే చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లుగా నియంతైనా కేసీఆర్ ఆయన కుటుంబ పాలనగా మార్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడమే కాకుండా, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన వారిని రాష్ట్రం కోసం నిజాయితీగా పోరాటం చేసిన కళాకారులను, కార్మికులను ఉద్యోగులను పాతాళ లోకంలోకి త్రొక్కి ఉద్యమంతో సంబంధం లేకుండా ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పక్కన చేర్చుకొని మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అన్ని వ్యవస్థలను బ్రష్టు పట్టించి, నాకు ఎదురులేదని విర్రవీగి కుటుంబ పాలన చేసిన నియంత కేసీఆర్‌ను తెలంగాణ సబ్బండ వర్గాలు గద్దె దింపారన్నారు.

## 28న బంజారారుల వనభోజనాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఈ నెల 28న రాంపూర్ మామిడితోటలో బంజారారుల వనభోజనాల కమిటీ ట్రెసిటీలో ఉన్న బంజారారులకు వన భోజనాల కార్యక్రమాల ఏర్పాట్లలో భాగంగా వనభోజన జరిగే కార్యక్రమ స్థలాన్ని వనభోజనం కమిటీ అధ్యక్షుడు వీఎన్ నాయక్, బంజారా ట్రెసిటీ వనభోజనాల కమిటీ టీమ్ లీడర్ల స్థలాన్ని పరిశీలించారు. ట్రెసిటీలో ఉన్న బంజారా కుటుంబ సభ్యులు అందరు పాల్గొని బంజారా ఐక్యతను చాటాలని కోరారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో డా.చందునాయక్, డా.బాలాజీనాయక్, సోమ్లానాయక్, జర్నలిస్ట్ వెంకన్ననాయక్, ఆర్టీసి రమేష్‌నాయక్, భూక్య శ్రావణ్‌నాయక్, మల్సు ర్యనాయక్, సాంబయ్యనాయక్‌లు పాల్గొన్నారు.

## సోమవారం నాటి గ్రీవెన్స్ రద్దు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల సోమవారం రోజున రైతు భరోసా కార్యక్రమం ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అటు వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేత

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి నుండి వేములవాడ వరకు డబుల్ నిర్మాణం, బోయినిపల్లి నుండి బావుపేట వరకు రోడ్డు నిర్మాణం, బోయినిపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ఐమాక్స్ లైట్స్‌లకు నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిజెపి చొప్పదండి నియోజకవర్గం ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరిశెట్టి గంగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, పాకోజి రాజేంద్ర ప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, బిజెపి



నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి, అన్నమల్ల మోహన్ బాబు, ఇల్లందుల బాలయ్య, మండల కార్యదర్శి నడిగొట్టు శ్రీనివాస్, శ్రావణపల్లి మధు, విజయేందర్ రెడ్డి, కిరణ్, రమేష్, బ్రహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ట్రిబ్యునల్ జడ్జి ఎం.వెంకటేశ్వరరావు, జగిత్యాల శాసన మండలి సభ్యులు జీవన్‌రెడ్డిలు ఆదివారం వేరువేరుగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు అర్చకులు వీరిని ఆలయంలోకి ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో వేద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.దేవస్థానం ఈవో శ్రీనివాస్‌స్వామి వారి చిత్రపటంతో పాటు శేష వస్త్రాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, స్థానిక సిఐరాం నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అసంపూర్తిగా అంగన్‌వాడి భవనం

**- అద్దె గదుల్లో అంగన్ బడి**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** అంగన్‌వాడి పాఠశాల నిర్మాణం పూర్తికాక అసంపూర్తిగా ఉండటం వల్ల అంగన్‌వాడి బడి కార్యక్రమాలు అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడి భవన నిర్మాణం కోసం రెండు గుంటల స్థలాన్ని 2014లో కేటాయించి, ఎనిమిది లక్షల నిధులతో భవన నిర్మాణ కార్యక్రమాలు చేపట్టారు. భవన నిర్మాణం పిల్లర్లు పోసి స్లాబ్ వరకు నిర్మాణం పూర్తయింది. దీనికి గాను ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు అప్పటి గ్రామ సర్పంచ్ మామిడి సంజీవ్ ప్రభాతవార్తకు తెలిపారు. మంజూరైన అంగన్‌వాడి భవన నిర్మాణం చేసిన పనులకు గాను మూడు లక్షల 70వేల వరకు మంజూరయ్యాయని, అంత వరకు అంగన్‌వాడీ భవన నిర్మాణం చేసినట్లు సంజీవ్ తెలిపారు. అప్పట్లో ప్రభుత్వ పాఠశాలలు ఉన్న చోటనే అంగన్‌వాడీ కేంద్రాలు ఉండాలనే ఆలోచన మేరకు నిర్మిస్తున్న భవనాలను ఆపివేశారని సంజీవ్ తెలిపారు. అంగన్‌వాడి భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఎస్సీ కాలనీ అంగన్‌వాడి పాఠశాల అద్దె గదుల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ సెంటర్ టీచర్ కాసుపాక బాబాయ్ తెలిపారు. అంగన్‌వాడి భవనానికి రెండు వేల రూపాయల అద్దె చెల్లిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రంలో 15 మంది పిల్లలు ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడి భవన నిర్మాణ కార్యక్రమాలు, నిధులు మంజూరు చేస్తే పూర్తి చేస్తానని మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్ పేర్కొన్నారు. ఇల్లంతకుంట గ్రామంలో



మూడు అంగన్‌వాడి కేంద్రాలు ఉండగా, ఒకటి ప్రాథమిక పాఠశాలలో చలామణి అవుతుండగా, మరో రెండు కేంద్రాలు అద్దె గదుల్లో నడుస్తున్నాయి. ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇల్లంతకుంట గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీ వారు కోరుతున్నారు. ఎస్సీ కాలనీ పిల్లల కోసం నిర్మించిన అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా ఉండటం వల్ల అందులో గడి పేర్చడం, పశువులను కట్టివేయడం తదితర కార్యక్రమాలు ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. అంగన్‌వాడి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, అద్దె గదుల్లో ఉన్న ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ భవనాన్ని ప్రభుత్వం అంగన్‌వాడి భవనానికి మార్పిడి చేయాలని ఇల్లంతకుంట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సబ్‌స్టేషన్ అప్ గ్రేడ్ కొరకు ఉప ముఖ్యమంత్రికి వినతి

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**రుద్రంగి, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 33.11కేవి సబ్‌స్టేషన్‌ను 132.33కేవి సబ్‌స్టేషన్‌గా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను జ్యోతిరావుఫూలే ప్రజాభవన్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోవోల్టేజ్, ఓవర్ లోడ్ కారణంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ బోరుబావి మోటార్లు కాలిపోవడంతో పాటు అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి ఇబ్బందు తొలగాలంటే సబ్‌స్టేషన్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు. తాను ఇచ్చిన వినతిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.









# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం పార్టీలాడుతున్న డ్రామా

**- బీజేపీ కార్యకర్తలను కేసీఆర్ సర్కార్ పెట్టిన హింసను అప్పుడే మర్చిపోతామా**
**- తక్షణమే రీయంబర్స్‌మెంట్ బకాయిలన్నీ చెల్లించాల్సిందే**
**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారని అధికార పార్టీ నేతలు మాట్లాడుతున్నారని, నిజంగా వారు అభివృద్ధి చేస్తున్నట్లు భావిస్తే వారి పార్టీలో చేరిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో ప్రజా తీర్పు కోరే దమ్ముందా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం కరీంనగర్‌లో మీడియా ప్రతినిధులతో బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ కొందరు ఎమ్మెల్యేలు తమ అక్రమాస్తులను కాపాడుకోవడానికే అధికార పార్టీలో చేరుతున్నారని మండిపడ్డారు. పైకి మాత్రం సిగ్గు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ చేరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వల్లించడం సిగ్గుచేటన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం చేయబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారమంతా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న కుట్రలో భాగమేనన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుకోవడానికి కేసీఆర్, దొంగ హామీల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ నేతలు ఆడుతున్న డ్రామాగా అభివర్ణించారు. కేసీఆర్ హయాంలో తనతోపాటు బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడులు, పెట్టిన అక్రమ కేసులు, హింసను ఎవరూ మర్చిపోలేదని గుర్తు చేశారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పై వన్ టైం సెటిల్ మెంట్ ఏందని, ఇదేమైనా బ్యాంకు అనుకుంటున్నారా అని, లోన్లు తీసుకుని వడ్డీలు కట్టలేక వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోడానికి అని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి ఫీజు కట్టకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని, ఫీజులివ్వకపోతేపే విద్యార్థులు కష్టాలు పడుతున్నారని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

